TITLE CODE: APTEL16281

తెలుగు దినపత్రిక

# పీపుల్స్ మోటివేషన్

People's Motivation

ఆంధ్రప్రదేశ్ / తెలంగాణ

సంపుటి : 01 | సంచిక : 152 | ఎడిటర్ : ఎం. రమేష్ | శుక్రవారం, మే 03, 2024 | పేజీలు : 08 | వెల రూ. 5.00/-

## వైకాపా వస్తే మళ్లీ గొడ్డలిపెట్టే

- గంజాయి కావాలంటే జగన్ రావాలి
- రాయచోటి ప్రజాగళంలో చంద్రబాబు హెచ్చరిక

**రాయచోటి, మే 2(పీపుల్స్ మోటివేషన్) :**

జగన్ రాజకీయాల్లో ఉంటే ప్రజల బతుకులు దిగజారుతాయని తెదేపా అధినేత చంద్రబాబు ధ్వజమెత్తారు. అన్నమయ్య జిల్లా రాయచోటిలో నిర్వహించిన ప్రజాగళం సభలో ఆయన ప్రసంగించారు. పట్టాదారు పాసు పుస్తకంపై జగన్ బొమ్మ పెట్టారు. ప్రజలకు భూములు జగన్ తాత, నాన్న ఇచ్చారా? ఆస్తి మీదా? జగన్‌దా? ల్యాండ్ గ్రాబింగ్ యాక్టు తీసుకువస్తున్నారు. ఆ చట్టం అమలైతే మీ భూములు మీవి కావు. భూములకు సంబంధించి నకలు పత్రాలు మీకు ఇస్తారు. భూమి రికార్డులు మార్చినందువల్ల చేనేత కార్మికుడి కుటుంబం విషం తాగి ఆత్మహత్య చేసుకుంది. వైకాపాకి ఓటు వేస్తే మీ ఊరికి కూడా గొడ్డలి వస్తుంది. జాబు రావాలంటే బాబు రావాలి. గంజాయి కావాలంటే జగన్ ఉండాలి. గెలుపు మనదే.. అభివృద్ధికి పునాదులు వేసుకుందాం. వైకాపా ఎన్నికల మ్యానిఫెస్టోలో 99శాతం హామీలు అమలు కాలేదు. కూటమి మ్యానిఫెస్టోలో దమ్ముంది. అన్ని వర్గాలవారికి న్యాయం చేశాం. సంపద సృష్టించి.. ప్రజలకు పంచడమే మా విధానం. అధికారంలోకి వచ్చిన వారంలో జగన్ సీపీఎస్ రద్దు చేస్తామన్నారు. పీఆర్సీ ఇస్తామన్నారు. ఈ హామీలన్నీ ఏమయ్యాయి?' అని చంద్రబాబు ప్రశ్నించారు.



## ఏపీలో పోలింగ్‌కు కట్టుదిట్టమైన ఏర్పాట్లు



- రాష్ట్రంలో మొత్తం ఓటర్ల సంఖ్య 4.14 కోట్లు
- మొత్తం 46 వేల 389 పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు
- అవాంఛనీయమైన ఘటనలు చోటు చేసుకోకుండా చర్యలు
- ఓటర్లు స్వచ్ఛందంగా ఓటు హక్కు వినియోగించుకోవాలి
- రాష్ట్ర ఎన్నికల ప్రధానాధికారి ముఖేష్ కుమార్ మీనా

7

## నదుల అనుసంధానానికి కట్టుబడి ఉన్నాం: గడ్కరీ



**పార్వతీపురం, మే 2(పీపుల్స్ మోటివేషన్) :**

ప్రధాని నరేంద్ర మోదీ సారథ్యంలో అనేక అభివృద్ధి పనులు చేసినట్లు కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీ తెలిపారు. పార్వతీపురం మన్యం జిల్లా వెంకంపేటలో కూటమి అభ్యర్థుల తరఫున నిర్వహించిన ఎన్నికల ప్రచార సభలో ఆయన మాట్లాడారు. నదుల అనుసంధానానికి భాజపా కట్టుబడి ఉందని చెప్పారు. వీలున్న ప్రతి చోటా నీటిని సంరక్షించుకోవాలని కోరారు. స్వాతంత్య్రం వచ్చిన కొత్తలో 90 శాతం ప్రజలు ప్లలెల్లోనే ఉండేవారని.. ఇప్పుడు 30 శాతం మంది నగరాలకు వలస వెళ్తున్నారన్నారు. దీంతో ప్లలెల్లో సాగు చేసే వారి సంఖ్య క్రమంగా తగ్గిపోతోందని తెలిపారు. పెట్రోలియం ఉత్పత్తుల దిగుమతికి రూ.లక్షల కోట్లు చెల్లిస్తున్నట్లు నితిన్ గడ్కరీ తెలిపారు.

## ప్రభుత్వ భవనాలకు రంగులు



- 2,300కోట్లు దుబారా చేసిన జగన్
- తోటపల్లి రిజర్వాయ్ మాత్రం నిర్లక్ష్యం
- పాలకొండ సభలో నిప్పులు చెరిగిన పవన్

**పార్వతీపురం, మే 2(పీపుల్స్ మోటివేషన్) :**

ప్రభుత్వ భవనాలకు వైకాపా రంగులు వేయడానికి రూ.1300 కోట్లు, తీసేయడానికి రూ.వెయ్యి కోట్లు ఖర్చు పెట్టారు. రంగుల పిచ్చిలో వైకాపా ప్రభుత్వం రూ.2,300 కోట్లు దుబారా చేసిందని జనసేన అధినేత పవన్ కల్యాణ్ విమర్శించారు. అందులో రూ.220 కోట్లు వెచ్చిస్తే తోటపల్లి రిజర్వాయర్ ఎడమ కాలువ పూర్తయ్యేదన్నారు. పార్వతీపురం మన్యం జిల్లా పాలకొండలో నిర్వహించిన వారాహి విజయయాత్ర సభలో పవన్ ప్రసంగించారు. సిక్కోలు యువత భగభగ మండే నిప్పుకణికలు.. తెగించి పోరాడాలి. 1960లో బామిని మండలంలో జగన్ లాంటి దోపిడీదారుల దాష్టీకాలు తట్టుకోలేక ఉత్తరాంధ్ర ప్రజానీకం తిరగబడింది. ఆరోజులు మళ్లీ వస్తాయని జగన్‌కు చెప్పండి. గ్రామం.. సంగ్రామంగా మారడానికి ఎక్కువ సమయం పట్టదు. తప్పు జరిగినప్పుడు ఎదురించకపోతే మన భవిష్యత్తు దెబ్బతింటుంది. జై ఉత్తరాంధ్ర అంటే సరిపోదు.. అన్యాయం జరిగినప్పుడు తిరబడాలి.కూటమి ప్రభుత్వం వచ్చాక సీతంపేటలో సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి పూర్తి చేస్తాం. వృద్ధాప్య పింఛను రూ.4వేలు ఇస్తాం. మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం. ప్రతి రైతుకు ఏటా రూ.20వేల పెట్టుబడి సాయం అందిస్తాం. సీపీఎస్ సమస్యకు ఏడాదిలోపు పరిష్కారం చూపుతాం. ఉద్యోగులకు ఒకటో తేదీన జీతాలు అందేలా చర్యలు తీసుకుంటాం. భవన నిర్మాణ కార్మికుల సంక్షేమ బోర్డును పునరుద్ధరిస్తాం. వారి సంక్షేమ నిధికి రూ.కోటి విరాళం ఇస్తా. పంచాయతీలకు కేంద్ర నిధులు అందించే బాధ్యత తీసుకుంటాం. ప్రతి కుటుంబానికి రూ.25లక్షల ఆరోగ్య బీమా కల్పిస్తాం. పాలకొండలో పరిశ్రమలు, పెట్టుబడులు పెట్టే బాధ్యత తీసుకుంటాం' అని పవన్ కల్యాణ్ హామీ ఇచ్చారు.

## ఐదేళ్ల పాలనలో ప్రజల ఆకాంక్షలు నెరవేర్చాం

- ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా జగన్ పాలన
- అధికారంలోకి వచ్చాక మరింత సమర్థంగా కార్యక్రమాలు
- స్టార్ క్యాంపెయినర్లతో ఇంటింటి ప్రచారాం: సజ్జల

7



## మద్దెలచెర్వు సూరి హత్య కేసు

- భాను కిరణ్ యావజ్జీవ శిక్షను సమర్థించిన హైకోర్టు

**హైదరాబాద్, మే 2(పీపుల్స్ మోటివేషన్) :**

మద్దెలచెర్వు సూరి హత్య కేసు నిందితుడు భానుకిరణ్‌కు తెలంగాణ హైకోర్టులో చుక్కెదురైంది. నాంపల్లి కోర్టు ఆదేశాలను అమలు చేయాల్సిందేనని తీర్పునిచ్చింది. నాంపల్లి కోర్టు విధించిన యావజ్జీవ కారాగార శిక్షను సవాల్ చేస్తూ.. భానుకిరణ్ హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. దీనిపై విచారణ చేపట్టిన ఉన్నత న్యాయస్థానం.. కింది కోర్టు ఆదేశాలను సమర్థించింది. భానుకిరణ్ పిటిషన్‌ను కొట్టివేస్తూ.. యావజ్జీవ శిక్ష అమలుకు ఆదేశాలు జారీ చేసింది. సూరి హత్య కేసులో భానుకిరణ్ ప్రధాన నిందితుడు. 2011 జనవరి 4న హైదరాబాద్ సనత్‌నగర్‌లోని నవోదయ కాలనీలో రివాల్వర్‌తో సూరిని కాల్చి చంపగా.. 2018 డిసెంబర్‌లో అతడికి నాంపల్లి కోర్టు జీవితఖైదు విధించింది. పరిటాల రవి హత్య కేసులో నిందితుడిగా ఉన్న మద్దెలచెర్వు సూరి 2009 డిసెంబర్ 29న బెయిల్‌పై విడుదలయ్యారు. పోలీసు ఆంక్షల దృష్ట్యా బెంగళూరు, హైదరాబాద్‌లో ఉండేవారు. హైదరాబాద్ వచ్చినప్పుడు మాదాపూర్‌లోని ఓ అపార్ట్‌మెంట్‌లో ఉండే ఆయనకు ప్రధాన అనుచరుడే భానుకిరణ్. జనవరి 4, 2011న సూరి.. భానుకిరణ్‌తో కలిసి సనత్‌గర్ వెళ్తుండగా. వెనకసీట్లో ఉన్న భాను.. సూరిపైకి మూడు రౌండ్ల కాల్పులు జరిపాడు. దీంతో షాక్ తిన్న డ్రైవర్ మధు వాహనాన్ని ఆపేశాడు. అదే అదునుగా భాను అక్కడి నుంచి పరాయ్యాడు. దీనిపై పలుమార్లు విచారణ చేపట్టిన నాంపల్లి కోర్టు 2018 డిసెంబర్‌లో యావజ్జీవ కారాగార శిక్ష విధించింది.

## కాపుల చుట్టూ ఎపి రాజకీయాలు

- వీరి మద్దతుపై సర్వత్రా ఆసక్తి
- పవన్ కళ్యాణ్, ముద్రగడల ప్రభావంపైనా చర్చ

**కాకినాడ, మే 2(పీపుల్స్ మోటివేషన్) :**

ఏపీ ఎన్నికల్లో రాజకీయమంతా కాపుల చుట్టూ తిరుగుతోంది. వారి ఓట్ల కోసం అన్ని పార్టీలు ప్రయత్నాలు ముమ్మరం చేశాయి. పవన్ కళ్యాణ్ రంగంలోకి దిగడంతో ఆయకు కొంతమేర మద్దతు పెరిగింది. అయితే ముద్రగడ పద్మనాభం వైకాపాలో చేరడంతో ఆయన కూడా కొంతమేర ఓట్లను చీలుస్తారని భావిస్తున్నారు. ఈ క్రమంలో వీరి ఓట్లు ఎవరికి పడతాయన్నచర్చ సాగుతోంది. అలాగే పవన్ కళ్యాణ్, ముద్రగడ పద్మనాభంలలో ఎవరు ఎక్కువ సీట్లపై ప్రభావం చూపుతారన్న చర్చ కూడా సాగుతోంది. ఏపీలోని కొన్ని జిల్లాల్లో కాపు ఓటర్ల ప్రభావం ఎక్కువుగా ఉంటుంది. తూర్పు, పశ్చిమగోదావరి జిల్లాల్లో గెలుపోటములను నిర్ణయించే శక్తిగా కాపు సామాజికవర్గం ఓటర్లు ఉన్నారు. దీంతో ఆ సామాజిక వర్గం ఓట్లను ఆకర్షించడానికి అన్ని పార్టీలు





ప్రయత్నిస్తున్నాయి.

2019 ఎన్నికల్లో కాపుల్లో ఎక్కువమంది వైసీపీకి ఓట్లు వేసినట్లు గత ఎన్నికల ఫలితాలు తెలియజేస్తున్నాయి. అదే సమయంలో కాపుల ఓట్లు 3పార్టీలకు చీలిపోవడంతోనూ ఎన్నికల ఫలితాలు ఏకపక్షంగా వచ్చాయి. ప్రస్తుతం మాత్రం ఆ పరిస్థితి కనిపించడంలేదు. ముఖ్యంగా మొన్నటివరకు కాపుల్లో ఐక్యత లేదనే ప్రచారం ఆ సామాజికి వర్గానికి చెందిన కొందరు నేతలు బహిరంగంగానే చెప్పిన సందర్భాలు ఉన్నాయి. ఈ క్రమంలో ఈ సామాజికవర్గం ఓట్లు ఎవరికి పడతాయనేది ఇప్పుడు సర్వత్రా ఉత్కంఠగా మారింది. కాపు సామాజిక వర్గంలో పెద్దలుగా చెప్పుకునే ఒకరిద్దరిని తమవైపు తిప్పుకోవడం ద్వారా ఆ సామాజిక వర్గం ఓటర్లను ఆకర్షించవచ్చనే వైసీపీ ప్రయత్నం విఫలమైనట్లు తెలుస్తోంది. ముద్రగడ పద్మనాభంతో పవన్‌కళ్యాణ్‌ను తిట్టించి.. పార్టీలో చేర్చుకోవడం ద్వారా పద్మనాభంపై కాపులు ఆగ్రహంగా ఉన్నట్లు తెలుస్తోంది.

ముద్రగడ పద్మనాభం వైసీపీలో చేరడం ద్వారా కాపులంతా పవన్‌కళ్యాణ్‌కే మద్దతు ఇస్తున్నారనే ప్రచారం జరుగుతోంది. కాపులు వైసీపీకి మద్దతు ఇవ్వడం ద్వారా తమ సామాజికవర్గానికి కలిసొచ్చేది ఏమి లేదని, రాజకీయంగా తాము ఉనికిని కోల్పోయే ప్రమాదముందనే విషయాన్ని కాపు నేతలు గుర్తించినట్లు తెలుస్తోంది. ఇది ఇప్పుడు జనసేనకు కలిసొచ్చే అంశంగా కనిపిస్తోంది. కాపులు జనసేనకు మద్దతిచ్చి.. ఎక్కువ సీట్లు గెలిపిస్తే.. తమ సామాజిక వర్గానికి రాజకీయ పలుకుబడి మరింతగా పెరుగుతుందనే ఆలోచనలో కాపులు ఉన్నట్లు తెలుస్తోంది.

తెలుగు దినపత్రిక
పీపుల్స్ మోటివేషన్
People's Motivation

# "నేడే ప్రపంచ పత్రిక స్వేచ్ఛ దినోత్సవం"

ప్రతీ సంవత్సరం మే3 న ప్రపంచ పత్రికా స్వేచ్ఛ దినోత్సవం జరుపుకుంటారు. పత్రికా స్వేచ్ఛ దినోత్సవం అనేది, పత్రికా స్వేచ్ఛ ప్రాముఖ్యత పై అవగాహన పెంచడానికి హక్కును గౌరవించడానికి, ప్రభుత్వాలకు వారి యొక్క కర్తవ్యాన్ని గుర్తు చేయడం కోసం పాటించబడింది. 1993లో ఐక్యరాజ్య సమితి ప్రతీ నిధి సభ మే -3 వ తేదీనీ ప్రపంచ స్వాతంత్ర పత్రికా దినోత్సవంగా ప్రకటించింది. 1991లో యునెస్కో 26వ సర్వ సభ్య సమావేశం లో చేసిన సిఫారసుల తర్వాత ఈ ప్రకటన వెలుబడింది. 1991 లో విండ్ హెూక్ డిక్లరేషన్ ఫలితంగా ఈ ప్రకటన వచ్చింది, ఇది పత్రికా స్వేచ్ఛ గురించి ఆఫ్రికన్ పాత్రికేయులు తయారు చేసిన ప్రకటన, యునెస్కో నిర్వహించిన ఒక సెమినార్ లో మే 3న ముగిసింది, దీంతో ఆ రోజును పత్రికా స్వేచ్ఛ దినోత్సవం గా జరుపుకుంటారు. ప్రపంచ వ్యాప్తంగా ఉన్న పత్రికా స్వేచ్ఛ ను అంచనా వేయడం, రక్షించడం, విధుల్లో ప్రాణాలు కోల్పోయిన జర్నలిస్ట్ లకు నివాళి అర్పించడం అనేవి ప్రపంచ పత్రికా స్వేచ్ఛ దినోత్సవ ప్రధాన లక్ష్యాలు. పత్రిక యొక్క స్వేచ్ఛను గౌరవించడం,రక్షించడం కోసం మే 3నీ ప్రపంచ వ్యాప్త సెలువు దినంగా గుర్తించాలి అని వారు సూచించారు. ఆ భావన తరువాత 1993లో యునెస్కో జనరల్ కాన్ఫరెన్స్ ద్వారా ఆమోదించబడింది,మే 3నీ ప్రపంచ పత్రిక స్వేచ్ఛ దినోత్సవం వార్షిక తేదిగా ప్రకటించింది. అప్పటి నుండి పత్రిక స్వేచ్ఛ ప్రాముఖ్యత మరియు మీడియా స్వతంత్రతను కాపాడవలసిన అవశ్యకత గురించి అవగాహన కల్పించేందుకు ఏటా ఈ దినోత్సవాన్ని పాటిస్తున్నారు. ప్రపంచ పత్రికా స్వేచ్ఛ దినోత్సవం లక్ష్యం పత్రికా స్వేచ్ఛ యొక్క ప్రాముఖ్యత, పాత్రికేయుల హక్కులను పరిరక్షించాల్సిన అవసరం స్వతంత్ర స్వేచ్ఛ మీడియాను ప్రోత్సహించే ప్రాముఖ్యత పై ప్రజలకు అవగాహన పెంచడం. ఇది జర్నలిస్ట్ లను రక్షించడం శిక్షలకు భయపడకుండా వార్తలను ప్రచురించగరని నిర్ధారించడం యొక్క ప్రాముఖ్యతను నొక్కి చెబుతుంది,ప్రజాస్వామ్యంలో పాత్రికేయులు పోషించే ముఖ్య మైన పాత్రను, విజ్ఞాన హక్కులను, భావ ప్రకటన స్వేచ్ఛను, రక్షించే ప్రాముఖ్యతను గుర్తు చేస్తుంది. మానవ హక్కుల సార్వత్రిక ప్రకటనలలో ఆర్టికల్ 19లో ప్రకతించబడిన ప్రాథమిక మానవ హక్కు అయినా వాక్ స్వతంత్ర హక్కు ప్రాముఖ్యతను ప్రపంచ పత్రికా స్వేచ్ఛ దినోత్సవం వెలుగు లోకి తెచ్చింది,ప్రభుత్వం , ఇతర సంస్థలలో పారదర్శకతను, జవాబు దారితానాన్ని ప్రోత్సహించడానికి ఉచిత స్వతంత్ర మీడియా అవసరము, శక్తి వంతమైన వ్యక్తులను జవాబు దారిగా ఉంచడంలో సాధారణ ప్రజలకు కచ్చితమైన నిష్పాక్షికమైన సమాచారాన్ని అందించడం లో పాత్రికేయులు పోషించే కిలక పాత్రను గుర్తు చేస్తుంది. పత్రికా రంగంలో ప్రపంచ వ్యాప్తంగా జర్నలిస్ట్ లు ఎదుర్కుంటున్న సమస్యలు, పరిష్కారం, వృత్తి నిర్వహణలో జర్నలిస్ట్ ల స్వేచ్ఛ, సమాజాన్నీ అభివృద్ధి పరచటంలో వారి సహకారం వంటి అంశాలపై ప్రపంచ పత్రికా స్వేచ్ఛ దినోత్సవం సందర్భంగా చర్చిస్తుంటారు. చాలా దేశాల్లో డిజిటల్ సాంకేతికత, స్వతంత్ర మీడియా వృద్ధి, అపరిమిత సమాచార వ్యాప్తిని సులభతరం చేశాయి, అయినప్పటికీ మీడియా స్వేచ్ఛ, జర్నలిస్టుల భద్రత, భావ ప్రకటన స్వేచ్ఛకు ముప్పు వాటిల్లుతుంది. ప్రాథమిక మానవ హక్కుల పై ప్రతికూల ప్రభావానికి దారి తీస్తుంది.



బీరవేల్లి అవినాష్
ఎంఎ, ఏంసిజె (జర్నలిజం)ఎ, జర్నలిస్ట్

## కెసిఆర్‌పై ఎన్నికల ప్రచార నిషేధం

**సూర్యాపేట, మే 2(పీపుల్స్ మోటివేషన్) :**

కేసీఆర్ ఎన్నికల ప్రచారంపై నిషేధం విధించడం ప్రధాని మోదీ, సీఎం రేవంత్ రెడ్డికుట్రలో భాగమేనని సూర్యాపేట ఎమ్మెల్యే జగదీష్ రెడ్డి అన్నారు. కేసీఆర్ ప్రచార నిషేధం, ఓటుకి నోటు కేసుపై ఎమ్మెల్యే స్పందించారు. మోదీ మత విద్వేషాలు, సీఎం రేవంత్ విద్వేష ప్రసంగాలు, ఫేక్ వీడియోలు ఈసీకి కనిపించడం లేదా అని ప్రశ్నించారు. కేసీఆర్ బస్సు యాత్రతో రేవంత్, మోదీకి వణుకుడు మొదలైంది. ఆరు యాత్రలతోనే ఇద్దరి కాళ్ల కింద భూమి కంపిస్తుందన్నారు. ఇద్దరు కుట్ర చేసి కేసీఆర్ ప్రచారం ఆపేలా కుట్రపన్నుతున్నారని ఆరోపించారు. కేసీఆర్ వెంట ప్రజా ప్రభంజనం చూసి భయపడుతూ చిల్లర ప్రయత్నాలు చేస్తున్నారని మండిపడ్డారు. కేసీఆర్‌ని అడ్డుకోవడంతో ప్రచారానికి మించి రెట్టింపు ప్రజా మద్దతు వస్తుందన్నారు. రేవంత్ ఢిల్లీ మూటల పై సమాచారం ఉంటే మోదీ ఎందుకు కేసులు పెట్టడంలేదని నిలదీశారు. రేవంత్ అవినీతి తెలిసినా మోదీ విచారణ సంస్థలు ఏం చేస్తున్నాయి? కేసీఆర్ లేవనెత్తుతున్న ప్రజా సమస్యలను చర్చకు రానీయకుండా పక్కదారిపట్టించడం కోసమే డ్రామాలాడుతున్నరని వివమర్శించారు. ప్రజల్లో చర్చ మొదలైంది. ఎన్ని నిషేధాలు పెట్టినా బీఆర్ఎస్ విజయాన్ని అడ్డుకోలేదన్నారు.

## ఎమ్మెల్సీ ఉపఎన్నికకు నోటిఫికేషన్

**హైదరాబాద్, మే 2(పీపుల్స్ మోటివేషన్) :**

వరంగల్-ఖమ్మం-నల్లగొండ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఉపఎన్నికకు నోటిఫికేషన్ విడుదలైంది. దీంతో నామినేషన్లు కూడా ప్రారంభమయ్యాయి. ఈ నెల 9 వరకు నామినేషన్లు స్వీకరిస్తారు. మేరకు కేంద్ర ఎన్నికల సంఘం నోటిఫికేషన్ జారీచేసింది. మే 13 వరకు నామినేషన్ల ఉపసంహరణకు గడువు ఉన్నది. ఈ నెల 27న పోలింగ్ నిర్వహిస్తారు. జూన్ 5న ఓట్లు లెక్కించనున్నారు. గత ఎన్నికల్లో ఎమ్మెల్సీగా విజయం సాధించిన పల్లా రాజేశ్వర్ రెడ్డి గతేడాది డిసెంబర్‌లో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో జనగామ ఎమ్మెల్యేగా ఎన్నికయ్యారు. దీంతో ఆమర తన ఎమ్మెల్సీ పదవికి రాజీనామా చేశారు. ఈనేపథ్యంలో ఖమ్మం-వరంగల్-నల్లగొండ పట్టభద్రుల నియోజకవర్గానికి ఉపఎన్నిక అనివార్యమయింది. కాగా, ఈ నియోజకవర్గం పరిధిలో 4,61,806 మంది పట్టభద్రులు ఓటర్లుగా నమోదయ్యారు. ఈ ఉపఎన్నికకు నల్లగొండ జిల్లా కలెక్టర్‌ను ఎన్నికల అధికారిగా ఈసీ నియమించింది. అభ్యర్థులు నల్లగొండ కలెక్టరేట్‌లో నామినేషన్లు సమర్పించాల్సి ఉంటుంది.

# హత్యా నిందితుడికే మళ్లీ పట్టంకడదామా

- వివేకాను చంపిదెంవరో అందరికీ తెలుసు
- జగన్ హంతకుడికే అండగా ఉంటే ఎలా
- ప్రచారంలో వైఎస్ షర్మిల ప్రశ్నలు



**కడప, మే 2(పీపుల్స్ మోటివేషన్) :**

ఎన్నికల ప్రచారంలో ఏపీ పీసీసీ చీఫ్ వైఎస్ షర్మిల దూసుకెళ్తున్నారు. తన సోదరుడు, సీఎం జగన్ లక్ష్యంగా విమర్శలు చేస్తున్నారు. పెద్దముడియం మండలం సుద్ధపల్లి గ్రామం నుంచి గురువారం ప్రచారం ప్రారంభించారు. రాముడికి లక్ష్మణుడు ఎలాగో తన తండ్రి వైఎస్ఆర్‌కు వివేకా అలా ఉండేవారని వివరించారు. హత్యా నిందితుడికి మళ్ళీ ఎందుకు పట్టం కట్టాలని వైఎస్.షర్మిల ప్రశ్నించారు. గురువారం కడప జిల్లా జమ్మలమడుగు నియోజకవర్గంలో ఎపిసిసి చీఫ్, కడప ఎంపి అభ్యర్థి వైఎస్ షర్మిలా రెడ్డి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. పెద్దముడియం మండలం సుద్ధపల్లి గ్రామం నుంచి ప్రచారం ప్రారంభమైంది. ఈ సందర్భంగా వైఎస్.షర్మిలా రెడ్డి మాట్లాడుతూ రాముడికి లక్ష్మణుడు ఎలాగో వైఎస్ఆర్ కి వివేకా అలా ఉండేవారని చెప్పారు. వివేకా చనిపోయి 5 ఏళ్లు అయ్యిందని.. ఆయన్ను చంపేశారు..హత్య చేశారు అని, గొడ్డలితో 7 సార్లు అతి క్రూరంగా నరికి హత్య చేశారని తెలిపారు. ఎముకలు, మెదడు బయటకు వచ్చేలా నరికి చంపారని, ఎవరు చంపారో అందరికీ తెలుసునని అన్నారు. సిబిఐ దగ్గర అన్ని ఆధారాలు ఉన్నాయన్నారు. అవినాష్ రెడ్డి నిందితుడు అని అన్ని సాక్ష్యాలు ఉన్నాయన్నారు. ఇవి తాము చెబుతున్నది కాదు అని, సిబిఐ దగ్గర ఉన్న ఆధారాలు అని చెప్పారు. చంపించిన వారికి, చంపిన వారికి ఈరోజుకి శిక్ష లేదని, చనిపోయింది వైఎస్ఆర్ తమ్ముడు అని అన్నారు. హంతకులను కాపాడుతున్నది జగన్ మోహన్ రెడ్డి అని దుయ్యబట్టారు. అవినాష్ రెడ్డిని అరెస్టు చేయాలని చూస్తే కర్నూల్ లో కర్ఫ్యూ పెట్టారని ఆగ్రహాన్ని వ్యక్తం చేశారు. అరెస్ట్ కాకుండా జగన్ రెడ్డి అడ్డం పడ్డారని ఆరోపించారు. ఎందుకు హంతకులను వెనకేసుకు వస్తున్నారు జగన్ రెడ్డి సమాధానం చెప్పాలని షర్మిల అడిగారు. హత్య జరిగినప్పుడు సిబిఐ విచారణ కావాలని అడిగారనీ.. అధికారంలో వచ్చాక సిబిఐ విచారణ వద్దు అన్నారని ? సిబిఐ విచారణ అంటే జగన్ ఎందుకు భయపడుతున్నారు ? అని ప్రశ్నించారు. హత్యా నిందితుడికి మళ్ళీ ఎందుకు పట్టం కడుతున్నారు ? అని అడిగారు. అధికారం అడ్డుపెట్టా అవినాష్ రెడ్డిని కాపాడుతున్నారు ? ఇది అన్యాయం.. అక్రమం.. ఇది అధర్మం? అని అన్నారు. అన్యాయాన్ని ఎదురించేందుకు తాను నిలబడ్డానన్నారు. తాను వైఎస్ఆర్ బిడ్డనని, దేనికి భయపడను అని, న్యాయం వైపు తాను నిలబడ్డానని షర్మిల స్పష్టం చేశారు.కొంగుచాచి న్యాయం అడుగుతున్నాం. మీరు న్యాయం వైపు నిలబడతారని అనుకుంటున్న. నేను మీ బలం, నేను మీ గొంతు. మీ బిడ్డగా ఇక్కడే ఉంటా. మీ కోసమే నా జీవితం అంకితం. న్యాయం కోసం ప్రతి ఒక్కరినీ ప్రార్థిస్తున్నా. దయచేసి తమకు న్యాయం చేయాలని ప్రజలను' వైఎస్ షర్మిల కోరారు.

# ప్రజ్వల్ లైంగిక కేసు దుమారం

- లుకౌట్ నోటీసులు జారీచేసిన సిట్

**బెంగళూరు, మే 2(పీపుల్స్ మోటివేషన్) :**

లోక్‌సభ ఎన్నికల వేళ మాజీ ప్రధాని హెచ్‌డీ దేవేగౌడ కుమారుడు రేవణ్ణ, మనవడు ప్రజ్వల్‌లపై నమోదైన లైంగిక దౌర్జన్యం కేసు కర్ణాటక రాజకీయాల్లో పెను దుమారానికి దారితీసింది. ఈ కేసుపై దర్యాప్తు చేపట్టిన ప్రత్యేక దర్యాప్తు బృందం (సిట్).. విచారణకు హాజరవ్వాలని ఇటీవల వీరిద్దరికీ నోటీసులు జారీ చేసింది. అయితే, తనకు సమయం కావాలని ప్రజ్వల్ కోరారు. ఇందుకు తిరస్కరించిన సిట్ నేడు ఆయనపై లుక్‌అవుట్ నోటీసు జారీ చేసింది. హాసన సిట్టింగ్ ఎంపీగా ఉన్న ప్రజ్వల్ రేవణ్ణ.. ఈ కేసు వెలుగులోకి రాగానే దేశం విడిచి వెళ్లిపోయారు. ఈ కేసుపై తొలిసారిగా సోషల్ మీడియా వేదికగా స్పందించిన ఆయన.. విచారణకు హాజరయ్యేందుకు వారం రోజులు గడువు కావాలని కోరారు. వాస్తవాలు త్వరలోనే బయటపడతాయని అన్నారు. ఆయన అభ్యర్థనను సిట్ తిరస్కరించింది. ఈ క్రమంలోనే లుక్‌అవుట్ నోటీసు ఇచ్చింది. దీంతో ప్రజ్వల్ దేశంలో అడుగుపెట్టగానే పోలీసులు కస్టడీలోకి తీసుకునే వీలు ఉంటుంది. ప్రస్తుతం ఆయన జర్మనీలో ఉన్నట్లు తెలుస్తోంది. మరోవైపు, విచారణకు సహకరిస్తానని తండ్రి హెచ్‌డీ రేవణ్ణ ఇప్పటికే వెల్లడించారు. ఎన్డీయే కూటమి అభ్యర్థిగా హాసన నుంచి పోటీ చేసిన ప్రజ్వల్‌పై ఇటీవల లైంగిక వేధింపుల ఆరోపణలు వచ్చిన సంగతి తెలిసిందే. ఆయనకు సంబంధించినవిగా చెబుతున్న కొన్ని అభ్యంతరకర వీడియోలు వెలుగులోకి రావడంతో పాటు బాధిత మహిళల ఫిర్యాదు మేరకు పోలీసులు ప్రజ్వల్, ఆయన తండ్రిపై కేసు నమోదు చేశారు. ఈ కేసు దర్యాప్తు నిమిత్తం కర్ణాటక ప్రభుత్వం సిట్‌ను ఏర్పాటు చేసింది. కాగా.. ప్రజ్వల్ పాస్‌పోర్టును రద్దు చేయాలని రాష్ట్ర ముఖ్యమంత్రి సిద్ధరామయ్య నిన్న ప్రధాని మోదీకి లేఖ రాశారు.

## వ్యతిరేకించే సిఎంలపై కుట్రలు

- ఇప్పుడు రేవంత్‌ను అరెస్ట్ చేస్ఏ మూడో సిఎం
- నిజానికి మోడీ, అమిత్‌షాలను ముందు అరెస్ట్ చేయాలి
- సిపిఐ నేత నారాయణ ఘాటు వ్యాఖ్యలు

**ఖమ్మం, మే 2(పీపుల్స్ మోటివేషన్) :**

తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డిని ఇప్పుడు అరెస్ట్ చేస్తేనే మంచిదని, అప్పుడు ముగ్గురు ముఖ్యమంత్రులు జైళ్లో ఉన్నట్లు అవుతుందని సీపీఐ అగ్రనేత నారాయణ వ్యాఖ్యానించారు. 'జార్ఖండ్ ముఖ్యమంత్రి, ఢిల్లీ ముఖ్యమంత్రి, ఇప్పుడు తెలంగాణ ముఖ్యమంత్రిని కూడా జైళ్లో పెడితే మనకు మంచిదవుతుంది. బీజేపీకి అనుకూలంగా ఉన్న సీఎంలు దొంగలు అయినా వారు మంచివారే. కానీ వ్యతిరేకిస్తే మాత్రం వారిని జైలుకి పంపిస్తారు' అని నారాయణ మండిపడ్డారు. ఖమ్మంలోమాట్లాడుతూ నారాయణ ఈ వ్యాఖ్యలు చేశారు. రేవంత్ రెడ్డిని కూడా జైలుకి పంపించాలని మోదీ చూస్తున్నారని నారాయణ అన్నారు. దేశ ద్రోహం కింద మొదట అరెస్ట్ చేయాల్సి వస్తె మోడీని, రెండవ వ్యక్తిగా అమిత్ షాలను అరెస్ట్ చేయాలని నారాయణ మండిపడ్డారు. మరోవైపు కేసీఆర్‌పై కూడా మండిపడ్డారు. 'కేసీఆర్ మాట్లాడుతున్నాడు నామా నాగేశ్వరరావును మంత్రిని చేస్తాడంట. ఈయనకే దిక్కు లేదు నామాను మంత్రిని చేస్తాడట. నరేంద్ర మోదీ దేశంలో అన్ని ప్రభుత్వ రంగ సంస్థలను అమ్మేస్తున్నారు. ప్రతి కార్యకర్త మన అభ్యర్థి. కాంగ్రెస్ ఖమ్మం అభ్యర్థి రామసహాయం రఘురాం రెడ్డిని గెలిపించాలి' అని నారాయణ ఓటర్లను కోరారు. ప్రధాని నరేంద్ర మోదీ ఉపన్యాసం చూస్తూనే ఉన్నామని, మోదీ మూడవసారి ప్రధాని అయ్యి, 400 సీట్లు వస్తే భారతదేశం ఇలా ఉండదని అన్నారు. పూర్తి హిందూ దేశంగా మారుతుందని విమర్శించారు. ఇక దేశంలో ముస్లింలు అనే వారు ఉండరని, మూడవసారి మోదీ పాలన అలా ఉంటుందని అన్నారు.

# నేటిరాత్రికి తిరిగి కెసిఆర్ బస్సు యాత్ర

- రామగుండంలో రాత్రి 8గంటలకు రోడ్‌షో
- నేటినుంచి వరుసగా ప్రచార షెడ్యూల్

**హైదరాబాద్, మే 2(పీపుల్స్ మోటివేషన్) :**

బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ ఎన్నికల ప్రచారంపై ఎన్నికల సంఘం 48 గంటల పాటు నిషేధం విధించిన సంగతి తెలిసిందే. ఈ క్రమంలో శుక్రవారం 8 గంటలకు ఈసీ విధించిన గడువు ముగియనున్న నేపథ్యంలో గులాబీ బాస్ బస్సు యాత్రను బీఆర్ఎస్ శ్రేణులు రీషెడ్యూల్ చేశాయి. ఈ నెల 3వ తేదీన శుక్రవారం సాయంత్రం 8 గంటల తర్వాత కేసీఆర్ బస్సు యాత్ర, రోడ్ షో ముందు ప్రకటించిన విధంగానే యథావిధిగా కొనసాగనుంది. శుక్రవారం సాయంత్రం 8 గంటల తర్వాత కేసీఆర్.. పెద్దపల్లి జిల్లా రామగుండంలో రోడ్ షో నిర్వహిస్తారు. అనంతరం అక్కడే బస చేయనున్నారు. శనివారం సాయంత్రం మంచిర్యాలలో రోడ్ షో, 5వ తేదీన సాయంత్రం జగిత్యాలలో రోడ్ షో నిర్వహిస్తారు. 6వ తేదీన సాయంత్రం నిజామాబాద్ రోడ్ షో, 7వ తేదీన కామారెడ్డి రోడ్ షో.. అనంతరం మెదక్ లో రోడ్ షోలో పాల్గొంటారు. ఈ నెల 8వ తేదీన నర్సాపూర్ అనంతరం పటాన్ చెరులో రోడ్ షో నిర్వహిస్తారు. నెల 9న సాయంత్రం కరీంనగర్ లో గులాబీ బాస్ బస్సుయాత్ర, సాయంత్రం రోడ్ షో ఉంటుంది. 10వ తేదీన చివరి రోజు సిరిసిల్లలో రోడ్ షో అనంతరం సిద్ధిపేటలో బహిరంగ సభతో కేసీఆర్ బస్సు యాత్ర ముగియనుంది. కాగా, సిరిసిల్ల ఎన్నికల ప్రచారంలో భాగంగా కాంగ్రెస్ పార్టీపై అవమానకరమైన, అభ్యంతరకరమైన వ్యాఖ్యలు చేసినందుకు గానూ కేసీఆర్ ఎన్నికల ప్రచారంపై కేంద్ర ఎన్నికల సంఘం 48 గంటల పాటు నిషేధం విధించింది. ఏప్రిల్ 5న కేసీఆర్ ఓ కార్యక్రమంలో మాట్లాడుతూ.. కాంగ్రెస్ తో పాటు, తమ పార్టీ నేతలను ఉద్దేశించి అభ్యంతరకరంగా, అవమానకరంగా వ్యాఖ్యలు చేశారని కాంగ్రెస్ నేత నిరంజన్‌రెడ్డి ఎన్నికల సంఘానికి ఫిర్యాదు చేశారు. అది ఎన్నికల నియమావళికి పూర్తిగా విరుద్ధమని ఫిర్యాదులో పేర్కొన్నారు. దీనిపై విచారణ చేపట్టిన ఈసీ.. కేసీఆర్ నుంచి సైతం వివరణ సేకరించింది. తెలంగాణ మాండలికాన్ని స్థానిక అధికారులు పూర్తిగా అర్థం చేసుకోలేకపోయారని ఆయన వివరణ ఇచ్చారు. దీనిపై సంతృప్తి చెందని ఈసీ.. గులాబీ బాస్ ఎన్నికల కోడ్ ఉల్లంఘించారని భావించి చర్యలు తీసుకుంది. బహిరంగ సభలు, ప్రదర్శనలు, ర్యాలీలు, ఇంటర్వ్యూలు, రోడ్ షోలు, మీడియాలో బహిరంగంగా మాట్లాడొద్దని సూచించింది. బుధవారం రాత్రి 8 గంటల నుంచి 48 గంటల పాటు ఈ నిషేధం వర్తించేలా ఉత్తర్వులు జారీ చేసింది. అదే సమయంలో ఎలక్ట్రానిక్ మీడియా, సామాజిక మాధ్యమాలు, ప్రింట్ మీడియాల ద్వారా ఎక్కడా ఎలాంటి ప్రచారం నిర్వహించకూడదని స్పష్టం చేసింది. మహబూబాబాద్ పట్టణంలో ప్రచారంలో ఉండగా ఈసీ అధికారులు కేసీఆర్ బస్సు యాత్ర వద్దకు చేరుకుని నోటీసులు అందించగా.. ఈసీ సూచన మేరకు బుధవారం రాత్రి 8 గంటల ముందుగానే కేసీఆర్ ఎర్రవెల్లి వ్యవసాయ క్షేత్రంలోని తన నివాసానికి వెళ్లిపోయారు. ఈసీ గడువు ముగిసిన అనంతరం శుక్రవారం సాయంత్రం 8 గంటల తర్వాత మళ్లీ బస్సు యాత్ర కొనసాగించనున్నారు.

## జగన్‌పై ఇసి నిషేధం విధించాలి: ప్రత్తిపాటి

**చిలకలూరిపేట, మే 2(పీపుల్స్ మోటివేషన్) :**

సీఎం జగన్ ఎన్నికల కోడ్ ఉల్లంఘిస్తున్నారని తెదేపా నేత, మాజీ మంత్రి ప్రత్తిపాటి పుల్లారావు విమర్శించారు. చిలకలూరిపేటలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. 'సీఎం జగన్ ప్రచారంపై ఈసీ తక్షణం నిషేధం విధించాలి. అబద్ధాలతో విపక్షాలపై ఆయన బురద చల్లుతున్నారు. రాష్ట్రంలో మహిళల్ని కించపరిచేలా వ్యాఖ్యలు చేశారు. తెదేపా అధినేత చంద్రబాబు, జనసేన అధ్యక్షుడు పవన్‌ను అనరాని మాటలతో దూషిస్తున్నారు. తెలంగాణలో కేసీఆర్‌లాగే జగన్ ప్రచారంపైనా ఈసీ నిషేధం విధించాలి. ఆయన కోడ్ ఉల్లంఘనలపై ఈసీకి ఇప్పటికే ఫిర్యాదు చేశాం. స్థాయి దిగజారి వ్యక్తిగత జీవితాలపై కూడా జగన్ మాట్లాడుతున్నారు' అని ప్రత్తిపాటి పుల్లారావు అన్నారు.

తెలుగు దినపత్రిక

# పీపుల్స్ మోటివేషన్
People's Motivation

శుక్రవారం । మే । 03 । 2024



# భారీగా స్వాగతం పలికిన టిడిపి, జనసేన శ్రేణులు






- **జరుగుతున్న ఎన్నికల్లో టిడిపి, బీజేపీ, జనసేన కూటమిని గెలిపించాలి. ఎంపీ అభ్యర్థి బస్తిపాటి నాగరాజు**

**కోడుమూరు, మే 02 (పీపుల్స్ మోటివేషన్):-**

కర్నూలు జిల్లా కోడుమూరు మండలంలోని వెంకటగిరి , ముడుమలగుర్తి గ్రామాల్లో టిడిపి సీనియర్ నాయకుడు విష్ణువర్ధన్ రెడ్డితో కలిసి ప్రచారంలో పాల్గొన్నారు కర్నూలు టిడిపి ఎమ్పీ అభ్యర్థి బస్తిపాటి నాగరాజు, కోడుమూరు అసెంబ్లీ అభ్యర్థి బొగ్గుల దస్తగిరి...ప్రచారానికి వచ్చిన నాయకులకు భారీగా స్వాగతం పలికారు టిడిపి,జనసేన శ్రేణులు, గ్రామస్థులు.. ప్రచారాల్లో భాగంగా డోర్ టూ డోర్ తిరిగి కూటమి మ్యానిఫెస్టోలో ని పథకాల గురించి ఎంపీ, ఎం.ఎల్.ఏ అభ్యర్థులు ప్రజలకు వివరించారు.. ఈ సందర్భంగా టిడిపి ఎమ్పీ అభ్యర్థి నాగరాజు మాట్లాడుతూ జరుతున్న ఎన్నికల్లో టీడీపీ, బిజెపి, జనసేన కూటమి అభ్యర్థులను గెలిపించాలని కోరారు..గత ఎన్నికల్లో జగన్ మోహన్ రెడ్డి విజయం కోసం తల్లి చెల్లి ప్రచారం చేశారని అయితే ఈ ఎన్నికల్లో సొంత చెల్లెలు జగన్ ఓట్లు వెయ్యొద్దు అని ప్రచారం చేస్తున్నారంటే ఇది జగన్ మోహన్ రెడ్డి దుర్మార్గ పాలనకు నిదర్శనమని చెప్పారు.. చంద్రబాబు ముఖ్యమంత్రి ఆయన తరవాత విష్ణువర్ధన్ రెడ్డి ఆధ్వర్యంలో ప్రత్యేక ప్రణాళిక ద్వారా కోడుమూరు నియోజకవర్గంలో సాగు,తాగు నీరు అందిస్తామని నాగరాజు భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో టీడీపీ, జనసేన పార్టీల నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ప్రజాసేవ కోసమే రాజకీయాల్లో ఉన్నా..




- **కర్నూలు టిడిపి అభ్యర్థి టి.జి భరత్**
- **వైసీపీ నుండి టిడిపిలోకి చేరికలు**

**కర్నూలు, మే 02 (పీపుల్స్ మోటివేషన్):-**

ప్రజాసేవ కోసమే తాను రాజకీయాల్లో ఉన్నట్లు కర్నూలు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ అభ్యర్థి టి.జి భరత్ తెలిపారు. నగరంలోని ఆయన కార్యాలయంలో టిడిపి రాష్ట్ర కార్యదర్శి అబ్దుల్ రజాక్ ఆధ్వర్యంలో 46వ వార్డుకు చెందిన వైసీపీ నేతలు రామరాజు, సులేమాన్, నాగరాజు, అంజి, తదితరులు తెలుగుదేశం పార్టీలో చేరారు. అనంతరం విద్యా నగర్‌కు చెందిన కిరణ్, అనంతమ్మ, అజయ్, మాధవిలు లలితమ్మ, రాజేష్ ఆధ్వర్యంలో టిడిపిలో చేరారు. టి.జి భరత్ వీరికి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ తనపై నమ్మకంతో పార్టీలో చేరిన వారందరికీ ఆయన ధన్యవాదాలు తెలిపారు. కులం, మతం పక్కనపెట్టి కర్నూలు ప్రజల సేవలో తామున్నామన్నారు. 40 సంవత్సరాలుగా కర్నూల్లో సేవా కార్యక్రమాలు చేస్తున్నట్లు వివరించారు. ఎన్నికలకు 45 రోజుల ముందు ఓ వ్యక్తి వచ్చి గెలిపించండి సేవ చేస్తామంటే నమ్మొద్దని ఆయన కోరారు. తన తండ్రిలాగే తాను కూడా కర్నూల్ ప్రజలకు మంచి చేస్తానన్నారు. ప్రజల సమస్యలు తెలుసుకొని 6 గ్యారెంటీలు తీసుకొచ్చానన్నారు. తాను గెలిచి తమ ప్రభుత్వం వచ్చాక ఈ 6 గ్యారెంటీలు తప్పకుండా అమలు చేస్తానని చెప్పారు. తనకు ఎమ్మెల్యేగా ఒక్క అవకాశం ఇస్తే తన పనితీరు ఏంటో ప్రజలందరికీ తెలుస్తుందన్నారు. ప్రజలందరూ తెలుగుదేశం పార్టీ సైకిల్ గుర్తుకు ఓటు వేసేలా నాయకులు, కార్యకర్తలు చైతన్యం తీసుకురావాలని టి.జి భరత్ కోరారు. అనంతరం ఎంపీ అభ్యర్థి నాగరాజు మాట్లాడుతూ కర్నూలు నగరం సమస్యలతో కొట్టుమిట్టాడుతోందన్నారు. టి.జి భరత్‌ను గెలిపిస్తే ప్రజలకు ఇబ్బందులు తొలగిపోతాయన్నారు. 6 గ్యారెంటీలు చేయకపోతే వచ్చే ఎన్నికల్లో ఓటు కూడా వేయొద్దంటున్న గొప్ప నాయకుడు టి.జి భరత్ అని నాగరాజు అన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీనివాసులు, రాజ్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

## పేదలకు న్యాయం చేయడమే లక్ష్యం

**ప్రచారంలో బిజెపి అభ్యర్థి పురందేశ్వరి**

**ఏలూరు, మే 2(పీపుల్స్ మోటివేషన్) :**

పశ్చిమగోదావరి జిల్లా ద్వారకాతిరుమల మండలంలో రాజమండ్రి ఎంపీ కూటమి అభ్యర్థి దగ్గుబాటి పురందేశ్వరి గోపాలపురం కూటమి అభ్యర్థి మద్దిపాటి వెంకటరాజు ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా పురందేశ్వరి మాట్లాడుతూ.. గడిచిన ఐదు సంవత్సరాలలో రాష్ట్రం ఏ మాత్రం అభివృద్ధి చెందలేదని విమర్శించారు. పంచాయతీ నిధులు దారి మళ్ళించారని ఆరోపించారు. ఈ వర్గానికి సంపూర్ణ న్యాయం చేయని పరిపాలన సాగించారన్నారు. అభివృద్ధి చెందాలంటే అందరూ ఆలోచించి ఓటు వేయాలని కోరారు. గడచిన ఐదు సంవత్సరాల్లో రాజధాని నిర్మాణం చేసుకోలేని దౌర్భాగ్య స్థితిలో ఉన్నామన్నారు. రైతుకు ఏ మాత్రం ఉపయోగం లేని ప్రభుత్వాన్ని చూశామని వ్యాఖ్యలు చేశారు. కూటమిలో మూడు పార్టీలు పేదవారికి న్యాయం చేయాలని సంకల్పంతో పని చేస్తున్నామని రాజమండ్రి ఎంపీ కూటమి అభ్యర్థి పురందేశ్వరి స్పష్టం చేశారు.

## వైసీపీ నుంచి టీడీపీలోకి భారీగా వలసలు



**ఓర్వకల్లు, మే 02 (పీపుల్స్ మోటివేషన్):-**

ఓర్వకల్లు మండలం కనమడకల గ్రామం నుండి 150 కుటుంబాలు, కేతవరం గ్రామం నుండి 30 కుటుంబాలు, ఓర్వకల్లు టౌన్ నుండి 20 కుటుంబాలు, బుధవారం గౌరు దంపతుల సమక్షంలో వైసిపి పార్టీని వీడి తెలుగుదేశం పార్టీలో చేరారు. వీరికి గౌరు దంపతులు పసుపు కండువాలు వేసి సాధనంగా పార్టీలో ఆహ్వానించారు . ఈ సందర్భంగా గౌరీ చరిత మాట్లాడుతూ రాబోయే ఎన్నికల్లో అందరం కలిసి ఈ పది రోజుల కష్టపడి పాణ్యం నియోజకవర్గంలో భారీ మెజారిటీతో గెలిచి తెలుగుదేశం పార్టీ జెండా ఎగరవేయాలని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు గోవింద్ రెడ్డి, రాంభూపాల్ రెడ్డి, కనమడకల అరుణ్ కుమార్ రెడ్డి, కేతవరం బాలిరెడ్డి, ఎస్సీ సెల్ అధ్యక్షుడు ఏసేపు, బ్రాహ్మణపల్లె నాగిరెడ్డి, రాయలసీమ విద్యార్థి విభాగం అధ్యక్షుడు శ్రీరాములు, నవ్యాంధ్రప్రదేశ్ జెసి అధ్యక్షుడు అయ్యా స్వామి తదితరులు పాల్గొన్నారు.

## ఓర్వకల్‌లో టిడిపి ఇంటింటి ప్రచారం



**ఓర్వకల్లు, మే 02 (పీపుల్స్ మోటివేషన్):-**

ఓర్వకల్లు మండలం బైరాపురం, లొద్ది పల్లె గ్రామాలలో పాణ్యం టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి గౌరు చరిత రెడ్డి గురువారం ఇంటింటా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. తదనంతరం గ్రామంలోని ప్రజలందరికీ కూటమి మేనిఫెస్టోలోని పథకాలను గురించి వివరించి సైకిల్ గుర్తుపై ఓటు వేసి తనను ఎమ్మెల్యేగా గెలిపించాలని ఆమె కోరారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు గోవింద్ రెడ్డి, నన్నూరు విశ్వేశ్వర్ రెడ్డి, వాణిజ్య విభాగం అధ్యక్షుడు బ్రాహ్మణపల్లె నాగిరెడ్డి, పాలకొలను సుధాకర్ రెడ్డి, బైరాపురం గ్రామ నాయకులు న్యాయ విభాగం రాష్ట్ర కార్యదర్శి నాగముని, ఆదినారాయణ రెడ్డి, జనార్దన్ రెడ్డి, లొద్ది పల్లె గ్రామ నాయకులు పరమేశ్వర్ రెడ్డి, మాజీ సర్పంచ్ పుల్లారెడ్డి, కల్లూరు మండల నాయకులు పూసలూరు ప్రభాకర్ రెడ్డి, టిడిపి జనసేన బిజెపి పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## వైసిపి ప్రభుత్వం కులమతాలను అడ్డుపెట్టుకుని రాజకీయం చేస్తుంది గౌరు చరిత రెడ్డి



**ఓర్వకల్లు, మే 02 (పీపుల్స్ మోటివేషన్):-**

ఎన్నికల ప్రచారంలో భాగంగా కల్లూరు మండలం తడకనపల్లె గ్రామంలో పాణ్యం టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి గౌరి చరిత రెడ్డి గురువారం పర్యటించారు. వైసిపి ప్రభుత్వం కుల మతాలను అడ్డుపెట్టుకొని రాజకీయం చేస్తుంది అని ఆ పార్టీ ఎమ్మెల్యే అతని అనుచరులు దాచుకోవడం తప్ప ఏమి అభివృద్ధి చేయలేదని విమర్శించారు. రాబోయే ఎన్నికల్లో రెండు ఓట్లు సైకిల్ గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని ఆమె కోరారు. తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చాక మిగిలిపోయిన పనులు పూర్తి చేసి చూపిస్తానని ఆమె తెలిపారు. కార్యక్రమంలో మండల అధ్యక్షుడు రామాంజనేయులు, మాజీ ఎంపీపీ వాకటి మాధవి, నంద్యాల పార్లమెంట్ మహిళా అధ్యక్షురాలు కే. పార్వతమ్మ తడకనపల్లె గ్రామ సర్పంచ్ సహారా టిడిపి జనసేన బిజెపి పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## టిడిపిలో చేరిన వైసిపి నేతలు

**కాకినాడ, మే 2(పీపుల్స్ మోటివేషన్) :**

వైసీపీకి వరుసగా ఎదరు దెబ్బలు తగులుతున్నాయి. ఎక్కడ చూసినా వలసలు కొనసాగుతూనే ఉన్నాయి. ఇవాళ సామర్లకోటలో వైసీపీకి షాక్ తగిలింది. 100కి పైగా వైసీపీ కుటుంబాలు టీడీపీలో చేరాయి. కూటమి అభ్యర్థి చినరాజప్ప.. వారందరికీ టీడీపీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.

తెలుగు దినపత్రిక
పీపుల్స్ మోటివేషన్
People's Motivation

## మాండ్ర శివానంద రెడ్డి సమక్షంలో వైసీపి నాయకులు టిడిపిలో చేరిక



**నందికొట్కూరు, మే 02 (పీపుల్స్ మోటివేషన్):-**

మిడ్తూర్ మండలం, బైరపురం గ్రామం వైసీపీ నాయకులు నంద్యాల పార్లమెంట్ ఇన్చార్జి మాండ్ర శివానందరెడ్డి, నందికొట్కూరు నియోజకవర్గ ఉమ్మడి అభ్యర్థి గిత్త జయసూర్య, పార్టీ పరిశీలకులు శ్రీకాంత్ రెడ్డి సమక్షంలో మిడ్తుర్ మండల కన్వీనర్ ఖాతా రమేష్ రెడ్డి,మొల్ల చకర్ వలి, మాజీ సర్పంచ్ సుధాకర్, కుర్వ రంగస్వామి,మొల్ల షరీఫ్ బాష ఆధ్వర్యంలో తెలుగుదేశం పార్టీలో చేరడం జరిగినది. ఈ సందర్భంగా నగిర రాజేశ్వర్ రెడ్డి,బోయ శ్రీను,లక్ష్మన్న,జయరాముడు,చెన్న రాయుడు,మొల్ల అల్లి బాష,కుర్వ శంకర్, మద్దిలేటి,బోయ మద్దిలేటి,శివరాం,తలారి మద్దిలేటి,శివ,బోయ శివ,రమణయ్య,మధు,బోయ మద్ది,తదితరులు 20 కుటుంబాలు తెలుగుదేశం పార్టీలో చేరడం జరిగినది. ఈ కార్యక్రమంలో మాండ్ర సురేంద్రనాథ్ రెడ్డి,వెంకటేశ్వర్ రెడ్డి, రంగారెడ్డి, ఇద్రుస్,శుభాన్, ప్రమోద్ తదితరులు పాల్గొన్నారు.

## కోట్ల హరి చక్రపాణిరెడ్డి రాకతో జనసముద్రంల మారిన పి.కోటకొండ







**దేవనకొండ, మే 02 (పీపుల్స్ మోటివేషన్):-**

పేదలకు మంచి చేసే ప్రభుత్వాన్ని ఆశీర్వదించాలని వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థి విరుపాక్షి, జిల్లా సీనియర్ నాయకులు కోట్ల హరి చక్రపాణి రెడ్డి పార్లమెంట్ అభ్యర్థి బివై రామయ్య అన్నారు. గురువారం దేవనకొండ మండలంలోని పి కోటకొండ బేతపల్లి బండపల్లి తదితర గ్రామాలలో కోట్ల హరి చక్రపాణి రెడ్డి తో పాటు వైసిపి ఆలూరు నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి విరుపాక్షి కలిసి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. పి కోటకొండ గ్రామ ప్రజలు నాయకులకు బైక్ ర్యాలీ ట్రాక్టర్ల ర్యాలీ నిర్వహించారు.గజమాలలు వేసి వారికి ప్రజలు స్వాగతం పలికారు. ఈ సందర్భంగా కోట్ల హరి చక్రపాణి రెడ్డి, విరుపాక్షి , బి వై రామయ్య లు మాట్లాడుతూ చంద్రబాబును నమ్మి ఓటేస్తే ఇప్పుడు వస్తున్న ఏ పథకాలు అందవని హెచ్చరించారు. ప్రజలు రెండు ఓట్లు వైఎస్సార్సీపీ ఫ్యాన్ గుర్తుపై వేసి జగన్మోహన్ రెడ్డిని సీఎంగా గెలిపించాలని కోరారు.బాబును నమ్మి ఓటేస్తే మోసపోక తప్పదన్నారు. చంద్రబాబు అమలు చేయలేని హామీలిస్తున్నారని, వైఎస్ జగన్ చేయగలిగేవి మాత్రమే చెప్తున్నారని, ప్రజలు ఆలోచించి ఓటు వేయాలన్నారు.అధికారంలోకి వచ్చాక ఇచ్చిన హామీలు అమలు చేసి మేలు చేసేవారికే ఓటు వేయాలని కోట్ల హరిచక్రపాణి రెడ్డి కోరారు.సందర్భంగా వారు మాట్లాడుతూ సీఎం వైఎస్ జగన్మోహన్ రెడ్డి మళ్లీ సీఎం అయితే రాష్ట్రం మరింత అభి వృద్ధి పథంలో పయనిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో కోట్ల హరి చక్రపాణి రెడ్డి అభిమానులు పి కోటకొండ కె.బీ నర్సి, మీనిగా ఎస్.కె కౌలుట్ల, ఎస్ మహబూబ్ బాషా, తదితరులు పాల్గొన్నారు.

## అధికారంలోకి రాగానే ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ రద్దు చేస్తాం: టీజీ భరత్









- **4వ వార్డులో టీజీ భరత్ భరోసా యాత్ర**
- **బ్రహ్మరథం పట్టిన ప్రజలు**

**కర్నూలు, మే 02 (పీపుల్స్ మోటివేషన్):-**

తమ కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ను రద్దు చేస్తామని కర్నూలు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ అభ్యర్థి టీజీ భరత్ అన్నారు. 4వ వార్డులో ఆయన టీజీ భరత్ భరోసా యాత్ర చేపట్టారు. ప్రజలను కలిసి రానున్న ఎన్నికల్లో సైకిల్ గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని కోరారు. తెలుగుదేశం పార్టీ ప్రజలకు మంచి భవిష్యత్ అందించే పార్టీ అని అన్నారు. తమ ప్రభుత్వంలోనే ప్రజలకు భవిష్యత్ ఉంటుందన్నారు. ఈ ప్రభుత్వం ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ను తీసుకురావాల్సిన అవసరం ఏముందని ప్రశ్నించారు. ఒరిజినల్ డాక్యుమెంట్లు యజమానులైన ప్రజల వద్ద ఉండకపోతే ఎలా అన్నారు. ఈ డాక్యుమెంట్లపై ప్రభుత్వం అప్పు తీసుకొని ఆ భారం ప్రజలపై వేస్తారన్న భయం ప్రజల్లో ఉందన్నారు. ప్రజలు తీవ్ర గందరగోళానికి గురవుతున్న ఈ ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ను తమ ప్రభుత్వం రాగానే తప్పకుండా రద్దుచేసి ప్రజలకు భరోసా కల్పిస్తామన్నారు. ఈ ఐదేళ్లలో ప్రజలను ఇబ్బందులకు గురి చేయడం తప్ప వైసీపీ పాలనలో ఇంకేం కనిపించడం లేదన్నారు. ఐదేళ్ల పాలన చూసిన ప్రజలందరూ తెలుగుదేశం పార్టీకి ఓటు వేసేందుకు సిద్ధంగా ఉన్నారన్నారు. కులమత భేదం లేకుండా తమ ప్రభుత్వంలో అందరికీ సముచిత న్యాయం చేసి సంక్షేమ పథకాలు, అభివృద్ధి ఫలాలు అందిస్తామని హామీ ఇచ్చారు. సర్వనాశనమైన రాష్ట్రాన్ని బాగు చేసే సమర్థవంతమైన నాయకుడు చంద్రబాబు నాయుడు అని అన్నారు. ఇక కర్నూల్లో తనను ఎమ్మెల్యేగా గెలిపిస్తే ప్రజలు మెచ్చుకునే విధంగా పాలన అందిస్తానని చెప్పారు. పార్టీ తీసుకొచ్చిన మేనిఫెస్టో పాటు తన ఆరు గ్యారెంటీలు అమలుచేసి కర్నూలును అభివృద్ధిపథంలో నడిపిస్తానని టీజీ భరత్ హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో నగర అధ్యక్షుడు నాగరాజు యాదవ్, నాయకులు క్లస్టర్ ఇంచార్జి చెన్నా, వార్డు ఇంచార్జి ఊట్ల రమేష్, యూనిట్ ఇంచార్జి మని రంగ, సీనియర్ నాయకులు, బూత్ ఇంఛార్జీలు, తదితరులు పాల్గొన్నారు.

## “హలో వికలాంగుడా మనల్ని నట్టేట ముంచిన వైసిపి ని ఓడిద్దాం





- **మనల్ని హక్కున చేర్చుకునే ఎన్డీఏ కూటమిని గెలిపిద్దాం.!**
- **జిల్లా జేఏసీ అధ్యక్షులు బి సి నాగరాజు, కోశాధికారి కె ఈరన్న**

**ఆదోని, మే 02 (పీపుల్స్ మోటివేషన్):-**

గురువారం అదోని పట్టణంలోని మున్సిపల్ కార్యాలయం ఆవరణలో జిల్లా “వికలాంగుల సంక్షేమ సంఘాల జాయింట్ యాక్షన్ కమిటీ” (జేఏసీ) అధ్యక్షులు బి సి నాగరాజు, కోశాధికారి కె ఈరన్న పత్రికా విలేకరులతో మాట్లాడుతూ నిన్న అదోని పట్టణంలోని “భీరప్ప స్వామి దేవాలయం” లో జరిగిన ఎన్డీఏ కూటమైన టిడిపి, బిజెపి, జనసేన పార్టీ ల అభ్యర్థుల మీటింగ్ కార్యక్రమంలో పాల్గొన్న అదోని నియోజకవర్గ బిజెపి ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేస్తున్న పార్థసారథి మరియు కర్నూలు జిల్లా టిడిపి పార్లమెంటరీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న బస్తిపాటి నాగరాజు ని జిల్లా వికలాంగుల జేఏసీ అధ్యక్షులు బి సి నాగరాజు, కోశాధికారి కె ఈరన్న మరియు కార్యవర్గ సభ్యులు కలిసి గత వైసిపి ప్రభుత్వం కేవలం వికలాంగులకు మూడు వేల పెన్షన్ ఇస్తూ, వికలాంగులకు సంబంధించిన ఎన్నో సామాజిక సంక్షేమ ఫలాలను దూరం చేసిందని, తగిన నిధులు కేటాయించకుండా వికలాంగుల సంక్షేమ శాఖ కార్పొరేషన్ ను నిర్వీర్యం చేసిందని పేర్కొన్నారు, కానీ టిడిపి అధినేత నారా చంద్రబాబు నాయుడు మరియు జనసేన పార్టీ అధ్యక్షుడు పవన్ కళ్యాణ్ రానున్న ఎన్నికల్లో అధికారంలోకి రాగానే ఆరు వేల పెన్షన్ పెంచుతామని, అలాగే వికలాంగులకు సంబంధించిన ఎన్నో సామాజిక సంక్షేమ ఫలాలను అందిస్తామని, వికలాంగుల సంక్షేమ శాఖ, కార్పొరేషన్కు తగిన నిధులు కేటాయిస్తామని వారి మేనిఫెస్టోలో తెలిపారని అందుకే వీరికి యావత్ వికలాంగుల సమాజం తరఫున హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేసుకుంటు న్నామని పేర్కొన్నారు. అందుకే యావత్ రాష్ట్ర వ్యాప్తంగా అలాగే అదోని నియోజకవర్గంలో ఎన్డీఏ కూటమి లోని భాగస్వాములైన టిడిపి, జనసేన, బిజెపి పార్టీల అభ్యర్థులకు ఏ ఒక్క వికలాంగుడి ఓటు చీలకుండా వికలాంగుల ఓటు బ్యాంకు తో గద్దెనెక్కిస్తామని పేర్కొన్నారు. నియోజకవర్గ పరిధిలోని వికలాంగులు తప్పకుండా బిజెపి ఎమ్మెల్యే అభ్యర్థిగా సీటు దక్కించుకున్న పార్థసారథి కమలం గుర్తుకు మరియు కర్నూలు జిల్లా టిడిపి పార్లమెంటరీ సభ్యునిగా పోటీ చేసిన బస్తిపాటి నాగరాజు సైకిల్ గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని కోరుకుంటు న్నామని తెలిపారు. ఈ సందర్భంగా బిజెపి ఎమ్మెల్యే అభ్యర్థిగా సీటు దక్కించుకున్న పార్థసారథి గారు కమలం మరియు కర్నూలు జిల్లా టిడిపి పార్లమెంటరీ సభ్యునిగా పోటీ చేసిన బస్తిపాటి నాగరాజు తప్పకుండా వికలాంగుల సామాజిక సంక్షేమానికి కృషి చేస్తామని హామీ ఇచ్చారని తెలిపారు. ఈ కార్యక్రమంలో వికలాంగులైన మున్నీరు, భాషా, నర్సింహులు, రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# ఆదరించండి అవకాశం ఇవ్వండి అభివృద్ధి చేసి చూపిస్తా వీరభద్ర గౌడ్







- **వీరభద్ర గౌడ్ ఆధ్వర్యంలో కుంకనూరు గ్రామంలో 100 కుటుంబాలు టిడిపిలో చేరిక**
- **దేవనకొండ మండలంలోని కుంకనూరు గ్రామంలో విస్తృతంగా ఎన్నికల ప్రచారం నిర్వహించిన వీరభద్ర గౌడ్**

**ఆలూరు, మే 02 (పీపుల్స్ మోటివేషన్):-**

ఎన్నికల ఇంటింటా ప్రచారం నిర్వహించారు పర్యటించిన గ్రామంలో ప్రజలు టీడీపీ నాయకులు కార్యకర్తలు ఘన స్వాగతం పలుకుతూ పూల మాలలతో మరియు శాలువులతో సత్కరించి తమ గ్రామాల్లోకి ఆహ్వానించడం జరిగింది ఆలూరు టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి వీరభద్ర గౌడ్ రాష్ట్ర కార్యదర్శి బుజ్జమ్మ జనసేన ఇన్చార్జి వెంకప్ప, బిజెపి ఇన్చార్జి వెంకటరాముడు , మాజీ ఎంపీపీ రామచంద్ర నాయుడు మండల కన్వీనర్ విజయభాస్కర్ గౌడ్ ప్రజలకి అభివాదం చేస్తూ, ధన్యవాదాలు తెలిపారు. వీరభద్ర గౌడ్ ఆధ్వర్యంలో కుంకనూరు సర్పంచ్ గొల్ల ఈరమ్మ మరియు సర్పంచ్ మామ అయినటువంటి గొల్ల లక్ష్మన్న అనుచరులు100 కుటుంబాలు టిడిపిలో చేరడం జరిగింది టిడిపిలో చేరిన కుటుంబాలకు టిడిపి పార్టీ కండువాలు వేసి వారిని పార్టీలోకి ఆహ్వానించడం జరిగింది తరువాత ఇంటింటి ప్రచారం మొదలుపెట్టడం జరిగింది ప్రచారంలో జనం మెచ్చిన యువనేతకి జనం నీరజనం పలికారు. హలో ఏపీ... బాయ్ బాయ్ వైసిపి.. అంటూ ఉత్సాహంగా ప్రసంగించారు. యువతకు మంచి జరగాలంటే చంద్రబాబుని గెలిపించుకోవాలని తెలిపారు నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలంటే అది టిడిపి ప్రభుత్వంతోనే సాధ్యమవుతుందని తెలిపారు. గ్రామలలో ప్రజల సమస్యలు అడిగి తెలుకున్నారు, ప్రభుత్వం వచ్చిన వెంటనే, తమ సమస్యలను తీరుస్తామని అని తెలిపారు. సైకిల్ గుర్తుకి ఓటు వేసి, వేయించి అధిక మెజార్టీతో గెలిపించాలని తెలియజేశారు. దేవనకొండ మండలంలో కుంకనూరు గ్రామంలో ఎన్నికల ప్రచారం లో భాగంగా మాట్లాడుతూ.. బాబుని మళ్ళీ రప్పిద్దాం అంటూ నినాదం ప్రతి ఇంటికి తిరుగుతు టిడిపి కూటమి గెలవాలి ప్రజల తలరాతలు మారాలి అంటూ టిడిపి కూటమిచ్చినటువంటి సూపర్ సిక్స్ హామీలు టాప్ 25 హామీలు హామీల గురించి ఇంటింటా ప్రచారం చేస్తూ ఈ 25 హామీల గురించి వివరించడం జరిగింది ఈ 25 హామీలు ప్రజల బ్రతుకులను మార్చేస్తాయని తెలియజేశారు. ఈ 25 హామీల్లో నిరుద్యోగులకు మొదటి సంతకం మెగా డీఎస్సీ వృద్ధులకు నాలుగు వేలపించును మరియు వికలాంగులకు 6000 పింఛను, 18 ఏళ్ల నిండిన ప్రతి మహిళకు 1500, ఉచిత బస్సుప్రయాణం, యువతకు 20లక్షల ఉద్యోగాలు, నిరుద్యోగ భృతి 3 వేల రూపాయలు, తల్లి వందనం కింద 15000 రూపాయలు, ప్రతి కుటుంబానికి మూడు గ్యాస్ సిలిండర్లు, ప్రతి రైతుకు ఏడాదికి 20 వేల రూపాయలు మరియు ఉచిత ఇసుక పంపిణీ మరియు వాలంటరీల గౌరవేతనం 10000, అన్న క్యాంటీన్ ను తొలగించినా వాటిని మళ్ళీ పునర్ ధరించి అన్న క్యాంటీన్లు భూ హక్కు చట్టం రద్దుచేసి చేయడం, ప్రతి ఇంటికి కుళాయి నీరు సిసి రోడ్లు, బీసీ రక్షణ చట్టం, ఈ విధంగా ప్రతి ఒక్క హామీని ప్రజలకు వివరించడం జరిగింది. అలాగే ఈకార్యక్రమంలో కుంకనూరు గ్రామ టీడీపీ నాయకులు, మండల వివిధ గ్రామాల ప్రజలు ఆయాగ్రామాల సీనియర్ నాయకులు, కార్యకర్తలతో పాటు తాలూకా స్థాయిలో ప్రస్తుతం వివిధ హోదాలలో ఉన్న కార్యకర్తలు పెద్దఎత్తున పాల్గొన్నారు.

# విప్లవంలా సాగిన సంక్షేమంలో విరుపాక్షి గారిని గెలిపించండి ఆలూరు అభివృద్ధికి బాటలు వేయండి





**దేవనకొండ, మే 2(పీపుల్స్ మోటివేషన్) :**

గురువారం ఆలూరు నియోజకవర్గం దేవనకొండ మండలం బంటుపల్లి చెల్లి చలిమెల గ్రామాలలో పర్యటనకు వచ్చిన ఆలూరు నియోజకవర్గం ఇంచార్జ్ బుసినే విరుపాక్షి కి ఘనస్వాగతం పలికిన దేవనకొండ మండల వైఎస్ఆర్సిపి నాయకులు కార్యకర్తలు ప్రజలు. బంటుపల్లి చెల్లి చలిమెల గ్రామాలలో గ్రామ నాయకులు కార్యకర్తలతో కలిసి పర్యటిస్తూ ప్రజలకు అభివాదం చేస్తూ ప్రజలకున్న సమస్యలు వింటూ హామీలు ఇస్తూ నన్ను ఆశీర్వదించండి మీకు తోడుగా నేనున్నాను అంటూ చెప్పడం జరిగింది. ఈ సందర్భంగా బుసినే విరుపాక్షి ప్రజలతో మాట్లాడుతూ.. మీకోసం జగనన్న 126 సార్లు బటన్ నొక్కారు..జగనన్న కోసం మీరు రెండు సార్లు బటన్ నొక్కాలి... తెలియజేశారు. 58 నెలల్లో ప్రజలకు నేరుగా సంక్షేమ పథకాలు అందించేందు కు సీఎం జగన్ 126 సార్లు బటన్ నొక్కారన్నారు. ఈ మంచి ఇలాగే జరగాలంటే.. జగనన్న కోసం రెండు బటన్‌లు నొక్కాలని,ఒకటి ఎమ్మెల్యే ఎన్నికల కోసం.. రెండోది పార్లమెంట్ ఎన్నికల కోసంమని, లేకుంటే.. గత ఎన్నికల్లో ఓటుతో మీరు పెట్టెలో బంధించిన చంద్రముఖి మళ్లీ నిద్రలేస్తుందని, సైకిల్ ఎక్కి టీ గ్లాస్ పట్టుకుని పేదల రక్తం తాగేందుకు లక లక అంటూ ప్రతీ ఇంటింటికి వస్తుందన్నారు.అబద్ధాలతో, మోసాలతో ఓ డ్రాక్యులా మాదిరి తలుపు తట్టి ప్రజల రక్తం తాగుతుందన్నారు. 2024 ఎన్నికల్లో జగనన్నకు ఓటేస్తే.. ఆ చంద్రముఖి బెడద ఇక మీకు శాశ్వతంగా ఉండదనిచంద్ర గ్రహణాలు ఉండవన్నారు. ఆరు గ్యారంటీలను ఎలా అమలు చేస్తారో చంద్రబాబు చెప్పడం లేదు. 2014లో మోసపూరిత హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిన చంద్రబాబు ఇప్పుడు భవిష్యత్ కు గ్యారంటీ అంటూ ఆరు గ్యారంటీ పథకాలు తెస్తామని మోసపూరిత హామీలు ఇస్తూ ఊరూరా తిరుగుతున్నారన్నారు. గతంలో చంద్రబాబు అధికారంలోకి రావడానికి అనేక అబద్ధపు హామీలిచ్చారని, డ్వాక్రా మహిళలు, రైతన్నలకు రుణమాఫీ చేస్తానని అబద్ధాల హామీలు ఇచ్చిన విషయం ప్రజలందరికీ తెలిసిందేనన్నారు. ఎన్నికల మ్యానిఫెస్టో ను ఆన్ లైన్ లో లేకుండా చేసిన చరిత్ర టీడీపీ ది అని తెలియజేశారు. గత ఎన్నికలలో తెలుగుదేశం పార్టీ 600 హామీలను ఇచ్చి ఏ ఒక్కటీ నెరవేర్చక , మ్యానిఫెస్టో ను ఆన్ లైన్ లో లేకుండా చేసిన చరిత్ర వారిదన్నారు.అదే వైఎస్ జగన్ రెండు పేజీల మ్యానిఫెస్టో ను వచ్చి నాలుగేళ్ళ పాలనా కాలంలో 99 శాతం హామీలను నెరవేర్చి రికార్డు సృష్టించారన్నారు. చంద్రబాబుకు ప్రజల్లో విశ్వాసం ఉంటే ఒంటరిగా పోటీ చేసే దమ్ము లేకనే అన్ని పార్టీలతో కలిసివస్తున్నాడు చంద్రబాబుకు నిజంగా ప్రజల్లో విశ్వాసం ఉంటే ఎందుకు ఎవరిపొత్తు లేకుండా ఎన్నికలలో పోటీ చేయాల న్నారు. పవన్ కళ్యాణ్, బి జె పి,కాంగ్రెస్ తదితర పార్టీలతో పొత్తు పెట్టు కుంటున్నా రన్నారు.ప్రజల ఆశీస్సులతో జగనన్న సింహంలా ఒంటరిగానే పోటీ చేస్తున్నారన్నారు. జగనన్న దుష్టచతుష్టమయ వ్యూహంలో చిక్కుకోవడానికి అభిమన్యుడు కాదు అర్జునుడు ఈ దుష్టచతుష్టయ వ్యూహంలో చిక్కుకోడానికి ఇక్కడున్నది అభిమన్యుడు కాదు జగనన్న అర్జునుడన్నారు. జగనన్న వెంట ఉన్నది అర్జు నుడికి శ్రీకృష్ణుడి లాంటి సైన్యం ప్రజలే నన్నారు. కుటు ంబం కంటే ప్రజలకోసం ప్రాధాన్యత.... మీ బిడ్డగా ఆశీర్వ దించండి ఊపిరి ఉన్నంతవరకు ప్రజాసేవకే తన జీవితం అంకితమని బుసినే విరుపాక్షి అన్నారు. నియోజకవర్గ ప్రజల సంక్షేమం కోసం అనునిత్యం కృషి చేస్తానన్నారు. కుటుంబం కంటే నియోజకవర్గ ప్రజల శ్రేయస్సుకే అత్య ధిక ప్రాధాన్యత ఇస్తానన్నారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ తపాలా శ్రీనివాసులుజిల్లా గ్రంథాలయ చైర్మన్ సుభాష్ చంద్రబోస్, దివాకర్ నాయుడు, లుముంబా, కో -ఆప్షన్ సభ్యులు, సచివాలయ కన్వీనర్లు, గృహ సార ధులు, విద్యా కమిటీ చైర్మన్లు, వార్డు మెంబర్లు, వైయస్సార్సీపీ నాయకులు, గ్రామ వాలంటీర్లు, వైఎస్సార్సీపీ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## ఐదేళ్లల్లో ఇరవై లక్షల ఉద్యోగాల కల్పన

- **ప్రజల సొంతింటి కలను సాకారం చేస్తాం**

**విజయవాడ, మే 2(పీపుల్స్ మోటివేషన్) :**

కూటమి పార్టీల అభ్యర్థులకు ప్రజల నుంచి మంచి స్పందన వస్తుందని విజయవాడ టీడీపీ ఎంపీ అభ్యర్థి కేశినేని శివనాథ్ తెలిపారు. ఉపాధి, ఉద్యోగాలు, అభివృద్ధి కావాలంటే చంద్రబాబు రావాలని కోరుకుంటున్నారన్నారు. ఐదేళ్లల్లో ఇరవై లక్షల ఉద్యోగాల కల్పనపై ప్రత్యేక దృష్టి పెట్టామని చెప్పారు. గత ఐదేళ్లల్లో ఉద్యోగాలు లేక యువత భవిష్యత్తు నాశనం అయ్యిందని విమర్శించారు. డిగ్రీలు, పిజీలు చేసినా పొట్ట చేత పట్టుకుని వలస వెళ్లారన్నారు. కొంతమంది గంజాయి వంటి దురలవాట్లకు బానిసగా మారుతున్నారన్నారు. టీడీపీ నేత నారా లోకేష్ ఇప్పటికే దీనిపై కార్యాచరణ సిద్ధం చేశారన్నారు. అధికారంలోకి వచ్చిన వెంటనే అమలు చేసి, ఇరవై లక్షల ఉద్యోగాలు ఇచ్చి తీరుతారని హామీ ఇచ్చారు. ఎన్ఆర్ఐ వింగ్ తరపున కూడా లక్ష ఉద్యోగాలు ఇస్తామన్నారు. కూటమి పార్టీల తరపున చంద్రబాబు ప్రకటించిన మ్యానిఫెస్టోపై ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారన్నారు. జగన్ కోడి కత్తి డ్రామా ఆడాడు నాడు ప్రజలు నమ్మారు. ఇప్పుడు గులకరాయి డ్రామా ఆడాడు... ప్రజలు చీదరించుకున్నారు. అన్నిసార్లు ప్రజలను మోసం చేయాలంటే సాధ్యం కాదు' అంటూ సెటైరికల్ కామెంట్స్ చేశారు.

# వర్కింగ్ జర్నలిస్ట్ ఆఫ్ ఇండియా,ఆత్మీయ సమ్మేళనం వనపర్తిజిల్లా

- **పెబ్బేరుకు చెందిన సీనియర్ జర్నలిస్టు బి. రమేష్ కు సన్మానం బుద్ధారం గండి ఆంజనేయ స్వామి ఆలయంలో**



**పెబ్బేరు, మే 02 (పీపుల్స్ మోటివేషన్):-**

పెబ్బేరు కు చెందిన సీనియర్ పాత్రికేయులు బి.రమేష్ ను, గురువారము, సీనియర్ పాత్రికేయులు సన్మానించడం జరిగింది. ఆత్మీయ సమ్మేళనం వనపర్తి జిల్లా గండి ఆంజనేయ స్వామి దేవాలయం బుద్ధారం గోపాలరావు పేటలో జర్నలిస్టుల ఆత్మీయ సమ్మేళనం సభలో వర్కింగ్ జర్నలిస్ట్ ఆఫ్ ఇండియా, అఖిలభారత అధ్యక్షులు విశిష్ట అతిథి సంజయ్ ఉపాధ్యాయ, రావి కంటి శ్రీనివాస తెలంగాణ అదేవిధంగా వల్లీశ్వర్ సీనియర్ పాత్రికేయులు పాల్గొనడం జరిగింది. ఈ సభకు ఆహ్వానించిన వారు రాసమని బాలరాజు డబ్ల్యూ జె ఐ జిల్లా అధ్యక్షులు,అఖిల భారత అధ్యక్షులు సంజయ్ మాట్లాడుతూ ప్రజల మెప్పుకోసం ప్రభుత్వాలు ఎన్నో తైలాలు ప్రకటించడం సకల ప్రాణకోటి సంరక్షణకు ఎన్నో పథకాలు, ఇలా అడగకుండానే ఎన్నో వరాలు ప్రకటించే నాయకులు, జర్నలిస్టుల బతుకుదెరువు ఆకలి పోరాటాలు కనిపించడం లేదా మీ గెలుపు కోసం జర్నలిస్టులు స్వతంత్ర భారత వనిలో ఏ మూలన ఎక్కడ జరిగినా సమాచారాన్ని సేకరించి సమాచార స్రవంతిలో ఉన్న, ప్రశ్నిస్తున్న జర్నలిస్టు గొంతుక కావాలి అని, ప్రపంచానికి తెలియజేసే , ప్రజాస్వామ్య బద్ధంగా లభించిన పథకాలు మేనిఫెస్టోలో మా కొరకై ఎందుకు తెలియజేయరని సమాచార స్రవంతిలో పెద్ద పాత్ర పోషించిన చిన్న పత్రికలను సీనియర్ పాత్రికేయులు వారి సాధకబాధకాలను తెలుసుకొని మనము చర్చించుకుని ఒకరికొకరు సహాయ పడవలసిందిగా ఆయన తెలియజేశారు.

# టిఆర్ఎస్ పార్టీ నుండి కాంగ్రెస్ పార్టీలో 450 మందితో భారీ చేరికలు

- **సూగురు,యాపర్ల, వెంకటాపురం,బున్యదిపురం, చిట్యాల, పెద్దగూడెం గ్రామాల మాజీ ప్రజా ప్రతినిధులు నాయకులు కాంగ్రెస్ పార్టీలో చేరిక**
- **కండువా కప్పి సాదరంగా ఆహ్వానించిన డాక్టర్ జిల్లెల చిన్నారెడ్డి రెడ్డి రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు డాక్టర్ జిల్లేల ఆదిత్య రెడ్డి ఏఐసిసి కోఆర్డినేటర్ రాజేంద్రప్రసాద్ యాదవ్**
- **వనపర్తి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శ్రీరంగాపూర్ జడ్పిటిసి**
- **అందరు సమన్వయంతో పని చేస్తూ ప్రభుత్వ సంక్షేమ పథకాలు ప్రజలకు చేరవేయాలని పిలుపు**

**శ్రీరంగాపూర్ /వనపర్తి, మే 02 (పీపుల్స్ మోటివేషన్):-**



శ్రీరంగాపురం మండలం వెంకటాపురం గ్రామానికి చెందిన మాజీ ఎంపిటిసి సభ్యులు దామోదర్ గౌడ్ వారి బృందం శ్రీ రంగపుర్ మండల కాంగ్రెస్ అధ్యక్షులు రాములు యాదవ్ గారి ఆధ్వర్యంలో మరియు పెబ్బేరు మండలం యాపర్ల మాజీ ఎంపిటిసి సభ్యులు విక్రమ్ గౌడ్ మంది సుగురు మాజీ సర్పంచ్ రాజశేఖర్ గౌడ్ బునాది పురం విజయ్ గౌడ్ గ్రామాల నుంచి వాళ్ళ బృందం పెబ్బేరు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు విజయవర్ధన్ రెడ్డి ఆధ్వర్యంలో మరియు వనపర్తి మండలం చిట్యాల గద్వాల సురేష్ పెద్దగూడెం గ్రామం చెందిన చిన్నపాగ చందు వారి బృందం పెద్ద సంఖ్యలో 450 మంది మాజీ ప్రజా ప్రతినిధులు వివిధ పార్టీలకు చెందిన నాయకులు హైదరాబాదులో గాంధీ భవన్ నందు డాక్టర్ జిల్లేల చిన్నారెడ్డి రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు ఏఐసీసీ కార్యదర్శి కండువా కప్పి సాదరంగా పార్టీలో ఆహ్వానించడం జరిగింది. ఈ సందర్భంగా డాక్టర్ జిల్లేల చిన్నారెడ్డి గారు రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రజా పాలనతో ముందుకు సాగుతుందని ఇచ్చిన హామీలతో పాటు మరెన్నో సంక్షేమ పథకాలను ప్రజలకు అందించబోతుందని అందరు సమన్వయం తో పని చేసి సంక్షేమ పథకాలను ప్రజలకు చేరవేయాలని సూచించడం జరిగింది ఇట్టి కార్యక్రమంలో టీపీసీసీ క్యాంపెనింగ్ కమిటీ మెంబర్ డాక్టర్ వరంగల్ రవి , పెబ్బేరు టౌన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కారుపాకుల వెంకట్ రాములు యాదవ్ శ్రీరంగాపూర్ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ శంకర నాయుడు,తోమలపల్లి కృపాకర్ రెడ్డి మహేశ్వర్ రెడ్డి రాంపురం సహదేవుడు, జగన్మోహన్ రెడ్డి వంశీ నాగిరెడ్డి, పాతపల్లి చంద్రశేఖర్ సోషల్ మీడియా జిల్లా కోఆర్డినేటర్, కే వెంకటయ్య నాయుడు, బున్యదిపురం నరేందర్, విజయ్ గౌడు, విజయ్ శెట్టి, సూగురు శివ అసెంబ్లీ యూత్ కాంగ్రెస్, కోటయ్య చిట్యాల, సురేష్ గౌడ్, చరణ్ ఎన్ ఎస్ యు ఐ కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

తెలుగు దినపత్రిక
పీపుల్స్ మోటివేషన్
People's Motivation

## డప్పు వాయిద్యాల మధ్యల దద్దరిల్లుతున్న ఇంటింటి ప్రచారం

- కాంగ్రెస్ పార్టీకే ఓటేయాలంటూ ఉవ్వెత్తున కదిలి వస్తున్న జనం
- వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘా రెడ్డి





**వనపర్తి బ్యూరో, మే2 (పీపుల్స్ మోటివేషన్):-**

నాగర్ కర్నూల్ పార్లమెంట్ ఎంపీ అభ్యర్థి డాక్టర్ మల్లు రవిని గెలిపించాలని కోరుతూ వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి మార్నింగ్ వాక్ లో చేపట్టిన ఇంటింటి ప్రచారానికి భారీ స్పందన లభిస్తుంది.మార్నింగ్ వాక్ సందర్భంగా వార్డుల్లోకి వచ్చిన ఎమ్మెల్యేకు స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు డప్పు వాయిద్యాల మధ్యన బాణాసంచా కాల్చుతూ ఘనంగా స్వాగతం పలుకుతున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మల్లురవికి తమ అమూల్యమైన ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని సూచిస్తూ ఇంటింటి ప్రచారం చేస్తున్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## క్రిశాంక్ అరెస్టు అప్రజాస్వామికం

- సిద్దిపేట ఎమ్మెల్యే హరీష్ రావు

**సిద్దిపేట, మే 2(పీపుల్స్ మోటివేషన్) :**

బీఆర్ఎస్ సోషల్ మీడియా ఇన్‌చార్జి మన్నె క్రిశాంక్ అరెస్టు అప్రజాస్వామిక మని సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్ రావు అన్నారు. ప్రశ్నిస్తే అరెస్టు చేస్తారా అని నిలదీశారు. ప్రజలు అన్నీ గమనిస్తున్నారని చెప్పారు. కాంగ్రెస్, బీజేపీ కలిసి చేస్తున్న ఈ కక్ష సాధింపులకు మూల్యం చెల్లించక తప్పదని సామాజిక మాధ్యమం ఎక్స్ వేదికగా హెచ్చరించారు. ఉస్మానియా యూనివర్సిటీ హాస్టళ్ల మూసివేతపై సోషల్ మీడియాలో ఫేక్ సర్క్యులర్లు ఉంచారంటూ కేసు నమోదు చేసిన పోలీసులు ఆయనను అదుపులోకి తీసుకున్న విషయం తెలిసిందే. తన సంతకం ఫోర్జరీ చేయడంతోపాటు, ఫేక్ సర్క్యులర్ ప్రచారం చేసిన క్రిశాంక్, ఇతర బీఆర్ఎస్వీ నాయకులపై చర్యలు తీసుకోవాలని చీఫ్ వా÷-డ్గ÷న్ మంగళవారం ఉస్మానియా యూనివర్సిటీ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ఈ నేపథ్యంలో ఆయనపై వివిధ సెక్షన్ల కింద కేసు నమోదు చేసిన ఓయూ పోలీసులు దర్యాప్తు చేపట్టారు. బుధవారం ఎన్నికల ప్రచారంలో పాల్గొని కొత్తగూడెం నుంచి హైదరాబాద్ వైపు వస్తుండగా యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్ మండలం పంతంగి టోల్‌గేట్ వద్ద నల్లగొండ పోలీసుల అదుపులోకి తీసుకున్నారు. అక్కడి నుంచి చౌటుప్పల్ పోలీస్ స్టేషన్ తరలించారు. అనంతరం క్రిశాంక్‌ను ఓయూ పోలీసులకు అప్పగించగా, ఆయనను వైద్య పరీక్షల నిమిత్తం గాంధీ దవాఖానకు తరలించారు. వైద్య పరీక్షలు పూర్తయిన అనంతరం ఈస్ట్‌మారేడ్‌పల్లిలోని మెజిస్ట్రేట్ నివాసానికి తరలించేందుకు అన్నీ సిద్ధం చేశారు. కానీ మెజిస్ట్రేట్ అందుబాటులో లేకపోవడంతో అప్పటి వరకు క్రిశాంక్‌ను నల్లకుంట పోలీస్‌స్టేషన్‌లో ఉంచినట్టు విశ్వసనీయ వర్గాల సమాచారం. క్రిశాంక్ వాంగ్మూలాన్ని నమోదు చేసిన అనంతరం సాయంత్రం 5.40 గంటలకు అరెస్టు విషయాన్ని కుటుంబసభ్యులకు సమాచారం అందించారు. రిమాండ్ రిపోర్టులో క్రిశాంక్‌పై 2011 నుంచి నమోదైన దాదాపు 14 కేసులూ బనాయించడం గమనార్హం.

## రాష్ట్రంలో హీట్‌వేవ్

**హైదరాబాద్, మే 2(పీపుల్స్ మోటివేషన్) :**

రాష్ట్రవ్యాప్తంగా హీట్‌వేవ్ కొనసాగుతున్నది. అంతటా ఉష్ణోగ్రతలు 40 డిగ్రీలు దాటేస్తున్నాయి. కొన్ని ప్రాంతాల్లో 44 డిగ్రీల టెంపరేచర్ నమోదు అయ్యింది. అయితే రానున్న రోజుల్లో కొన్ని ప్రాంతాల్లో ఉష్ణోగ్రతలు 45 డిగ్రీలు దాటే అవకాశాలు ఉన్నట్లు భారతీయ వాతావరణ శాఖ శాస్త్రవేత్త డాక్టర్ ఏ శ్రావణి తెలిపారు. తెలంగాణలో టెంపరేచర్లు పెరుగుతున్నట్లు ఆమె చెప్పారు. గత రెండు మూడు రోజుల నుంచి రాష్ట్రవ్యాప్తంగా హీట్‌వేవ్ బిల్డప్ అవుతోందని, అన్ని ప్రాంతాల్లోనూ 44 డిగ్రీలు నమోదు అవుతున్నట్లు ఆమె చెప్పారు. మరో నాలుగు రోజుల పాటు ఇలాంటి టెంపరేచర్లే కొనసాగనున్నట్లు శ్రావణి తెలిపారు. ఇవాళ ఆరెంజ్ అలర్ట్ జారీ చేయనున్నట్లు ఆమె వెల్లడించారు.

# ముఖ్యమంత్రి పర్యటన ప్రదేశాలను పరిశీలన





- **వనపర్తి జిల్లా ఎస్పీ రక్షిత కే మూర్తి**

**వనపర్తి బ్యూరో, మే 02 (పీపుల్స్ మోటివేషన్):-**

వనపర్తి జిల్లాలో తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి దేవరకద్ర అసెంబ్లీ నియోజకవర్గం కొత్తకోట టౌన్ లో త్వరలో పర్యటన.. తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి పర్యటన సందర్భంగా కొత్తకోటలో జరగనున్న కార్నర్ మీటింగ్,కొత్తకోట చౌరస్తాను హెలిప్యాడ్,విఐపి పార్క్ ట్రాఫిక్ రూట్లు సభా స్థలానికి వచ్చి వెళ్లే రహదారులు జనరల్ పార్కింగ్ ప్రదేశాలను వనపర్తి జిల్లా ఎస్పి. రక్షిత కే మూర్తి ఐపీఎస్ గురువారం ఏర్పాట్లను పరిశీలించారు.అనంతరం బందోబస్తు పరంగా చేయవలసిన ఏర్పాట్లు గురించి అధికారులకు పలు సూచనలు చేశారు.ఈ కార్యక్రమంలో వనపర్తి జిల్లా ఎస్పీ రక్షిత కె మూర్తి ఐపీఎస్.అడిషనల్ ఎస్పీ వి ఆర్ వీరారెడ్డి.వనపర్తి డిఎస్పి వెంకటేశ్వరరావు.కొత్తకోట సిఐ రాంబాబు.రిజర్వ్ ఇన్స్పెక్టర్ అప్పలనాయుడు కొత్తకోట ఎస్సై మంజునాథ్ రెడ్డి తదితరులు ఉన్నారు.

# నీరుగార్చిన ఫోన్ ట్యాపింగ్ కేసు

- కెసిఆర్ కుటుంబాన్ని కాపాడే యత్నం
- కెసిఆర్ పంథాలోనే సిఎం రేవంత్
- బిజెపి నేత బండి సంజయ్ ఆరోపణలు

**హైదరాబాద్, మే 2(పీపుల్స్ మోటివేషన్) :**

ఫోన్ ట్యాపింగ్ కేసును తెలంగాణ ప్రభుత్వం నీరుగార్చిందని.. కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలు కుమ్మక్కై బీజేపీపై ఎదురుదాడి చేస్తున్నాయని బీజేపీ సీనియర్ నేత, కరీంనగర్ ఎంపి అభ్యర్థి బండి సంజయ్ ఆరోపించారు. గతంలో కేసీఆర్ మాదిరిగానే.. ఇప్పుడు రేవంత్ రెడ్డి కూడా అదే పంథాను కొనసాగిస్తున్నారన్నారు. అతిపెద్ద ఉదాహరణ ఫోన్ ట్యాపింగ్ కేసు అని స్పష్టం చేశారు. హైదరాబాద్ లోని బీజేపీ కార్యాలయంలో బండి సంజయ్ మీడియాతో మాట్లాడారు. ఈ సందర్భంగా కీలక వ్యాఖ్యలుచేశారు. సిరిసిల్ల కేంద్రంగా ఫోన్ ట్యాపింగ్ జరిగిందని బండి సంజయ్ ఆరోపించారు. ఫోన్ ట్యాపింగ్‌పై అరెస్టులు, రిమాండ్‌లు అన్నీ జరిగాయని తెలిపారు. తీవ్రమైన ఈ కేసును నీరుగార్చేందుకు ప్రయత్నించారన్నారు. కేసీఆర్ కుటుంబాన్ని కాపాడేందుకు యత్నిస్తున్నారని చెప్పారు. ఇందులో కరీంనగర్ మంత్రి హస్తం ఉందన్నారు. అనేక ఆరోపణలపై సిట్‌లు వేయడం.. మూసివేయడం సాధారణంగా మారింది. ఇది దేశ భద్రతకు సంబంధించిన విషయం. పెద్దల ఆదేశాల మేరకే ఫోన్ ట్యాపింగ్ చేసినట్లు రాధాకిషన్‌రావు చెప్పారు. ఇందులో నేను, రేవంత్‌రెడ్డి కూడా బాధితులమే. ఇదంతా అసెంబ్లీ ఎన్నికల నుంచి జరుగుతోంది. నా కుటుంబ సభ్యులు, సిబ్బంది ఫోన్లనూ ట్యాప్ చేశారు. ఇందులో హరీశ్‌రావు కూడా బాధితుడే. 317జీవో, టీఎస్‌పీఎస్సీ సమయంలో నన్ను అరెస్టు చేయడానికి కారణం ఫోన్ ట్యాపింగ్. దీంతో కేసీఆర్, కేటీఆర్‌కు సంబంధం ఉంది. కాంగ్రెస్ ప్రభుత్వం ఎందుకు ప్రజల ముందు వాస్తవాలను పెట్టడం లేదు. ఆ పార్టీకి చిత్తశుద్ధి ఉంటే దీనిపై విచారణ జరిపించాలి. ఈ కేసును సీబీఐకి ఇవ్వాలి. సీబీఐకి ఇవ్వకపోతే ఈ కుంభకోణంతో హస్తం పార్టీకి సంబంధం ఉన్నట్లే' అని బండి సంజయ్ అన్నారు. వ్యవస్థను భ్రష్టు పట్టించిన, వ్యక్తిగత స్వేచ్ఛపై దాడి చేసిన ఫోన్ ట్యాపింగ్ కేసును నీరుగార్చేందుకు యత్నిస్తున్నారని.. గతంలో డ్రగ్స్, మియాపూర్ భూములు, టీఎస్పీఎస్సీ పేపర్ లీకేజీ కేసు మాదిరిగానే ఫోన్ ట్యాపింగ్ కేసును మూసివేసే కుట్ర జరుగుతోందని ఆరోపించారు. ఫోన్ ట్యాపింగ్ తతంగమంతా సిరిసిల్ల కేంద్రంగా జరిగింది .. ఇవన్నీ బయటకు రావడంతో కేసీఆర్ కుటుంబం కరీంనగర్ లోని ఓ మంత్రితో చీకటి ఒప్పందం కుదుర్చుకున్నారని ఆరోపించారు. కేసీఆర్ కుటుంబమిచ్చే సలహా సూచనలకు అనుగుణంగా సదరు మంత్రి పని చేస్తున్నారని.. కేసీఆర్ ఆదేశాల మేరకే ఫోన్ ట్యాపింగ్ చేశామని నిందితుడు రాధాకిషన్ రావు పోలీసుల విచారణలో వెల్లడించారని గుర్తు చేసారు. రాధాకిషన్ రావు ఇచ్చిన స్టేట్ మెంట్ కన్ఫెష సర్టి÷డ్ కాపీని బండి సంజయ్ మీడియాకు ప్రదర్శించారు. ఫోన్ ట్యాపింగ్ లో తాను, ఇప్పటి సీఎం రేవంత్ రెడ్డి ప్రధాన బాధితులమని ఆయన గుర్తు చేశారు. ప్రజా సమస్యలపై పోరాడింది, ఫాంహౌజ్ నుండి ధర్నా చౌక్ కు కేసీఆర్ గుంజుకొచ్చేలా చేశాననే కోపంతో నన్ను టార్గెట్ చేశారన్నారు. ఒక అధికారి నా వద్దకు వచ్చి నాతోపాటు మా కుటుంబ సభ్యుల, సిబ్బంది ఫోన్లను ట్యాపింగ్ చేశారని చెప్పారని.. నేను వాడే సిమ్ కార్డును డూప్ సిమ్ తీసుకుని నా ఫోన్లన్నీ ట్యాప్ చేశారన్నారు. మా ఇంటి వద్దనున్న పెట్రోల్ బంక్ సమీపంలో, టెంపుల్ సమీపంలో వాహనాలను ఉంచి ఫోన్ ట్యాప్ చేశారని ఆరోపించారు. అసెంబ్లీ ఎన్నికల ముందు నుండే రాధాకిషన్ రావు, ప్రభాకర్ రావు కరీంనగర్ లో మకాం వేసి మా ఫోన్లు ట్యాప్ చేశారన్నారు. రాధాకిషన్ రావు ప్రతిమ హోటల్ లోని 314 రూంలో ఉంటూ తన ఫోన్ తో పాటు పెద్దపల్లి, రామగుండం కాంగ్రెస్ అభ్యర్థుల ఫోన్లను ట్యాప్ చేయడంతో వాళ్ల పైసలు పట్టుకున్నారని గుర్తు చేశారు. ఇదంతా కేసీఆర్ తో జిల్లా మంత్రి కుమ్మక్కై సాగించిన కుట్ర ఇదన్నారు. ఫోన్ ట్యాపింగ్ అసలు నిందితుడు, ప్రభాకర్ రావు వియ్యంకుడి ద్వారా ఈ తతంగమంతా నడిపారన్నారు. అసలు కథ ఏందంటే ప్రభాకర్ రావు వియ్యంకుడు అశోక్ రావు ద్వారానే పార్లమెంట్ ఎన్నికల్లో ఆర్థిక లావాదేవీలు నడిపిస్తున్నారని స్పష్టం చేసారు. కరీంనగర్ కాంగ్రెస్ అభ్యర్థి వెలిచాల రాజేందర్ కు టిక్కెట్ రావడానికి ప్రధాన కారకుడు ప్రభాకర్ రాన్నారు. కాంగ్రెస్ అభ్యర్థి వెలిచాల రాజేందర్ కు కాంగ్రెస్ కు సంబంధం లేదు.. ఆయన కార్యకర్త కానేకాదు... ఏనాడు ఉద్యమాల్లో పాల్గొనలేదు..అసెంబ్లీ ఎన్నికల నుండే రాజేందర్ రావును ప్రభాకర్ రావు తెర ముందుకు తీసుకొచ్చారన్నారు. కోట్ల రూపాయలు రాజేందర్ రావు ద్వారా అసెంబ్లీ ఎన్నికల్లో కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలో పోటీ చేస్తున్న కాంగ్రెస్ అభ్యర్థులకు డబ్బులు ఇప్పించారని బండి సంజయ్ ?రోపించారు. రాష్ట్ర వ్యవహారాలు చూసే కాంగ్రెస్ నేతలకు కూడా కోట్ల రూపాయలు ముట్టజెప్పించారని.. కరీంనగర్ పార్లమెంట్ టిక్కెట్ వేరొకరు ఆశిస్తున్నప్పటికీ.. ఆయనకు సీఎంకు పూర్తి మద్దతు ఇచ్చినప్పటికీ ఈ తతంగం నడపడంవల్లే ఆయనకు టిక్కెట్ రాలేదన్నారు. కాంగ్రెస్ నాయకత్వానికి ఈ విషయం తెలియదా? డబ్బులు ముట్టజెప్పారనే దీనిపై స్పందించడం లేదా? చెప్పాలన్నారు. కేసీఆర్ ఆదేశం మేరకు ఫోన్ ట్యాపింగ్ చేశామని రాధాకిషన్ రావు స్టేట్ మెంట్ ఇచ్చిన తరువాత కూడా ఇప్పటి వరకు కేసీఆర్ పై చర్యలెందుకు తీసుకోలేదో చెప్పాలన్నారు.

# పెన్షన్ల కోసం బ్యాంకుల వద్ద పడిగాపులు

- ఖాతాల్లో పడకపోవడంతో ఆందోళన

**విజయవాడ, మే 2(పీపుల్స్ మోటివేషన్) :**

పెన్షనర్ల విషయంలో ప్రభుత్వం తీవ్ర ఇబ్బందులకు గురిచేస్తోంది. మే 1 నుంచి మూడు రోజుల పాటు పెన్షన్లు పంపిణీ చేస్తామంటూ ఇప్పటికే ప్రభుత్వం ప్రకటించింది. బుధవారం మేడే బ్యాంకులకు సెలవు కావడంతో ఈరోజు ఉదయం నుంచి బ్యాంకుల వద్దకు పెన్షనర్లు చేరుకున్నారు. పెన్షన్ల కోసం బ్యాంకుల వద్ద పెన్షన్‌దారులు పడిగాపులు కాస్తున్నారు. తీరా పెన్షన్లు పొందే క్రమంలో బ్యాంకు అధికారులు చెబుతున్న రూల్స్‌తో పింఛన్‌దారుల పరిస్థితి అగమ్యగోచరంగా మారింది. వృద్ధులు, వికలాంగులు బ్యాంకులకు వచ్చి పెన్షన్లు తీసుకునే క్రమంలో బ్యాంకు అకౌంటు రన్నింగ్‌లో లేదని బ్యాంక్ యాజమాన్యం చెబుతోంది. బ్యాంకు అకౌంటు రన్నింగ్‌లో పెట్టుకోవాలంటే ఆధార్ జిరాక్స్, పాన్ జిరాక్స్, బ్యాంకు వాళ్ళు ఇచ్చిన అప్లికేషన్ ఫిలప్ చేసి ఇవ్వాలని బ్యాంక్ సిబ్బంది రూల్స్ పెట్టారు. ఇవి రెండు ఇస్తేనే అకౌంట్ ఆపరేషన్‌లోకి వస్తుందని బ్యాంక్ సిబ్బంది చెబుతున్నారు. ఈరోజు సాయంత్రం అకౌంట్‌ఆపరేషన్‌లోకి వస్తుందని, రేపు వచ్చి డబ్బులు తీసుకోవాలని బ్యాంక్ అధికారులు తెలిపారు. అయితే కొందరు పెన్షనర్లకు అసలు పాన్‌కార్డు అంటే ఏంటో కూడా తెలియని పరిస్థితి. చదువురాని తమని ఇంత ఇబ్బందులకు గురి చేస్తున్నారంటూ వృద్ధులు కన్నీరు పెట్టుకుంటున్నారు. తమను ఇలా ఎన్ని రోజులు ఎండల్లో తిప్పుతారని పెన్షన్‌దారులు ప్రశ్నిస్తున్నారు. రాష్ట్రంలోని పలు ప్రాంతాల్లో బ్యాంక?ల వద్ద పెన్షన్‌దారులు ఎదురుచూపులు చూస్తున్నారు. మారుమూల గ్రామాల్లో బ్యాంక్ శాఖలు లేకపోవడంతో మండల కేంద్రాల్లోని బ్యాంక్‌లకు ఆటోలు, బస్‌లలో పెన్షన్‌దారులు చేరుకుంటున్నారు. కాగా.. రాష్ట్రంలో 48 లక్షల 96 వేల మంది పెన్షన్ దారులకు బ్యాంక్ అకౌంట్‌లు ఉన్నాయని ప్రభుత్వం పేర్కొంది. అయితే మెజారిటీ బ్యాంక్ అకౌంట్లు ఇన్‌ఆపరేట్ మోడ్‌లో ఉన్నాయని బ్యాంక్ అధికారులు చెబుతున్నారు. ప్రస్తుతం అకౌంట్ల ఆపరేషన్ మోడ్‌లోకి తీసుకురావాలంటే కొంత అమౌంట్ కూడా డిపాజిట్ కింద ఉంచాలని బ్యాంక్ సిబ్బంది తెలిపారు. పాన్ కార్డు అంటే ఏమిటో చదువు రాని వాళ్లకు తమకు ఎలా తెలుస్తుందని వృద్ధులు, వికలాంగులు, వితంతువులు ప్రశ్నించారు. సచివాలయాలలో తమకు పెన్షన్లను ఇవ్వకుండా బ్యాంకుల చుట్టూ తిప్పటం ఎంత వరకు సమంజసం అంటూ ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఈ ఎండలకు నిన్ననే ఇద్దరు మృతి చెందారని, ఇంకెంత మందిని బలి కోరతాడు ఈ జగన్ అంటూ పెన్షనర్లు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.



తెలుగు దినపత్రిక

పీపుల్స్ మోటివేషన్
People's Motivation

శుక్రవారం । మే । 03 । 2024



# ఐదేళ్ల పాలనలో ప్రజల ఆకాంక్షలు నెరవేర్చాం

- ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా జగన్ పాలన
- అధికారంలోకి వచ్చాక మరింత సమర్థంగా కార్యక్రమాలు
- స్టార్ క్యాంపెయినర్లతో ఇంటింటి ప్రచారాం: సజ్జల

**అమరావతి, మే 2(పీపుల్స్ మోటివేషన్) :**

ఎన్నికల ప్రచారాన్ని మరింత ఉధృతం చేయటంలో భాగంగా ះజగన్ కోసం సిద్ధంះ పేరుతో నూతన కార్యక్రమానికి తమ పార్టీ తరపున శ్రీకారం చుట్టామని వైసిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సజ్జల రామకృష్ణారెడ్డి చెప్పారు. తాడేపల్లిలోని వైసిపి కేంద్ర కార్యాలయంలో గురువారం ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన పూర్తి వివరాలు వెల్లడించారు. ఇప్పటికే ះసిద్ధంះ పేరిట బహిరంగ సభలు, ះమేమంతా సిద్ధంះ పేరుతో బస్సు యాత్రలను తమ పార్టీ అధినేత, సిఎం వైఎస్ జగన్ పార్టీ క్యాడర్‌లో నూతన ఉత్సాహాన్ని నింపారని చెప్పారు. రాష్ట్రంలోని అన్ని తరగతుల ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా వైసిపి ప్రభుత్వ పాలన ఈ ఐదేళ్లకాలంలో సాగిందన్నారు. రాబోయేకాలంలో తిరిగి ప్రభుత్వ పగ్గాలు చేపట్టడం ద్వారా సమర్ధవంతమైన, దీనికంటే మరింత మెరుగైన పరిపాలన అందిస్తామన్నారు. సిఎం వైస్ జగన్ ఆవిష్కరించిన వైసిపి మేనిఫెస్టోలో తమ ప్రభుత్వం తిరిగి అధికారంలోకి వచ్చిన తర్వాత ఏయే పథకాలు పూర్తిస్థాయిలో అమలు చేస్తామనేది సవివరంగా తెలియజేశామన్నారు. వైసిపి మేనిఫెస్టోను ఇంటింటికీ తీసుకెళ్లడమే లక్ష్యంగా ះజగన్ కోసం సిద్ధంះ కార్యక్రమానికి శ్రీకారం చుట్టారని తెలిపారు. తాజాగా పార్టీ అధ్యక్షులు, సీఎం జగన్ ఇటీవల విడుదల చేసిన మేనిఫెస్టోను వైయస్ఆర్‌సీపీ స్టార్ క్యాంపెయినర్లతో కలిసి నేతలు, కార్యకర్తలు ఇంటింటి ప్రచారంలో పాల్గనున్నారని పేర్కొన్నారు. ఇచ్చిన మాట తప్పకుండా.. ఇప్పటికే 2019 మేనిఫెస్టోలోని వాగ్దానాలను 99 శాతం నెరవేర్చి ప్రజల్లో స్థిరమైన నమ్మకాన్ని, విశ్వాసాన్ని ఏర్పరుచుకున్న వ్యక్తి సీఎం జగన్ అని చెప్పారు. గురువారం నుంచి చేపట్టబోయే ះజగన్ కోసం సిద్ధంះ కార్యక్రమం ద్వారా స్టార్ క్యాంపెయినర్లు, పార్టీ అభ్యర్థులు, నేతలు, కార్యకర్తలు మేనిఫెస్టోను ఇంటింటికీ తీసుకెళ్లి వివరించనున్నారని వెల్లడించారు. ఏపీలో గత ఐదేళ్లలో 87 శాతం పేదలకు పథకాలు అందాయని సజ్జల రామకృష్ణారెడ్డి తెలిపారు. 2019-24 మధ్య అమలు చేసిన సంక్షేమం.. ఈ దఫా అధికారంలోకి వస్తే కొనసాగిస్తామని సీఎం జగన్ చెప్పారో వాటిని వివరిస్తారు. గురువారం నుంచి అన్ని నియోజకవర్గాల్లో ఇంటింటికి ఈ కార్యక్రమం ప్రారంభమయ్యిందన్నారు. ప్రభుత్వం మళ్లీ అధికారంలోకి రాగానే ఏం చేయబోతుందనేది తెలియజేసేందుకు క్యాలెండర్ రూపంలో మేనిఫెస్టోను ఇంటింటికీ అందిస్తామన్నారు. తమ ప్రభుత్వం ఇచ్చే ప్రతి పథకం వివరాలు ఆ క్యాలెండర్‌లో పేర్కొన్నామన్నారు. చంద్రబాబులాగా మేనిఫెస్టోను పక్కన పడేసే విధంగా కాకుండా.. ఒక ప్రామాణికంతో రికా÷-డ్గ÷డ్‌గా ఉండేందుకే ఈ నిర్ణయం తీసుకున్నామన్నారు. తమ మేనిఫెస్టో హామీలను అమలు చేయకపోతే నిలదీసే హక్కు ప్రజలకు ఉంటుందన్నారు. వైఎస్సార్ సీపీ తరపున 12 మంది స్టార్ క్యాంపెయినర్లను ఎంపిక చేశామన్నారు. వివిధ సామాజిక వర్గాల నుంచి వీళ్లను ఎంపిక చేసి ఈసీకి అందజేశామని సజ్జల తెలిపారు. ఇతర పార్టీలకు ఉన్నట్లు వైయస్ఆర్సీపీకి సినీ హీరోలు స్టార్ క్యాంపెయినర్లుగా లేరని, పేదలే వైసీపీ స్టార్ క్యాంపెయినర్లని, వివిధ పేద వర్గాలనుంచి 12 మందిని ఎంపిక చేశామన్నారు. ఈ 12 మంది పేర్లు ఈసీకు కూడా సమర్పించినట్లు వెల్లడించారు.



# ఏపీలో పోలింగ్‌కు కట్టుదిట్టమైన ఏర్పాట్లు

- రాష్ట్రంలో మొత్తం ఓటర్ల సంఖ్య 4.14 కోట్లు
- మొత్తం 46 వేల 389 పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు
- అవాంఛనీయమైన ఘటనలు చోటు చేసుకోకుండా చర్యలు
- ఓటర్లు స్వచ్ఛందంగా ఓటు హక్కు వినియోగించుకోవాలి
- రాష్ట్ర ఎన్నికల ప్రధానాధికారి ముఖేష్ కుమార్ మీనా

**అమరావతి, మే 2(పీపుల్స్ మోటివేషన్) :**

ఏపీలో పోలింగ్‌కు కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేస్తున్నట్టు రాష్ట్ర ఎన్నికల ప్రధానాధికారి ముఖేష్ కుమార్ మీనా తెలిపారు. ఒకే విడతలో అసెంబ్లీ, లోక్ సభ ఎన్నికలు నిర్వహిస్తున్న తరుణంలో ఎలాంటి అవాంఛనీయమైన ఘటనలు చోటు చేసుకోకుండా ఉండేలా అన్ని రకాలా ఏర్పాట్లు చేశామన్నారు. ఓటర్లు స్వచ్ఛందంగా పోలింగ్ కేంద్రాలకు వచ్చి తమ ఓటు హక్కును వినియోగించుకో వచ్చన్నారు. రాష్ట్రంలో మొత్తం ఓటర్ల సంఖ్య 4.14 కోట్లు ఉందని.. వీరి కోసం మొత్తం 46 వేల 389 పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేశామన్నారు. ఎన్నికల నియమావళికి విరుద్ధంగా వ్యవహరించిన కేసుల్లో మొత్తం 864 ఎఫ్ఐఆర్‌లు నమోదయ్యాయని తెలిపారు. జనవరి నుంచి ఈ రోజు వరకు 382 కోట్ల రూపాయలు సీజ్ చేశామని వివరించారు. రాష్ట్రంలో 14 నియోజకవర్గాల్లో పోలింగ్‌ను పూర్తిగా వెబ్ కాస్టింగ్ చేయడంతో పాటు అక్కడ భద్రతా కోసం ఎక్కువగా కేంద్ర బలగాలను వినియోగించబోతున్నామని తెలిపారు. ఏపీలో మొత్తం 4.14 కోట్ల మంది ఓటర్లు ఉన్నట్లు వెల్లడించారు. అందులో పురుష ఓటర్లు 2,03,39,851 కాగా మహిళా ఓటర్లు 2,10,58,615 ఉన్నట్లు తెలిపారు. ఓటర్లు తమ పరిధిలోకి వచ్చిన ఎలాంటి కోడ్ ఉల్లంఘనకు సంబంధించిన అంశాన్నైనా సివిజిల్ యాప్ ద్వారా సమాచారం అందించాలని కోరారు. ఈ ప్రత్యేక యాప్ లో కంప్లైంట్ ఇచ్చిన గంటల వ్యవధిలో చర్యలు తీసుకుంటామన్నారు. రాష్ట్రంలో 65,707 మంది సర్వీసు ఓటర్లు ఉన్నట్టు చెప్పారు. రాష్ట్ర వ్యాప్తంగా 46,389 పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేస్తున్నాం. ఒక్కో పోలింగ్ కేంద్రంలో 1500 మంది ఓటర్లకు అవకాశం కల్పిస్తాం. ఓటర్ల సంఖ్య 1500 దాటితే ఆక్సిలరీ పోలింగ్ కేంద్రం ఏర్పాటు చేస్తామని అన్నారు. రాష్ట్రంలో 224 ఆక్సిలరీ పోలింగ్ కేంద్రాల కోసం ఈసీకి ప్రతిపాదనలు పంపాం. సీ విజిల్ యాప్ ద్వారా ఇప్పటి వరకు 16,345 ఫిర్యాదులు అందాయి. డబ్బు, మద్యం పంపిణీపై 200 ఫిర్యాదులు వచ్చాయి. ఇందులో 10,403 ఫిర్యాదులు కచ్చితమైనవి కావడంతో పరిష్కరించాం. ఎన్నికల కోడ్ ఉల్లంఘనకు సంబంధించి 864 ఎఫ్ఐఆర్‌లు నమోదయ్యాయి. ఎన్నికల సందర్భంగా జరిగిన హింసాత్మక ఘటనల్లో ఇద్దరు మృతి చెందగా, 156 మందికి గాయాలయ్యాయి. రాష్ట్ర వ్యాప్తంగా 150 అంతర్రాష్ట్ర చెక్ పోస్టులు ఏర్పాటు చేశాం. ఎన్నికల నోటిఫికేషన్ ఇచ్చినప్పటి నుంచి ఇప్పటి వరకు రూ.203 కోట్ల సొత్తు సీజ్ చేశాం' అని సీఈవో తెలిపారు.

# బాబు షూరిటీకి మోదీ గ్యారెంటీ తోడు

- ప్రజాగళం నుంచి వచ్చిన ప్రజా మేనిఫెస్టో
- మేనిఫెస్టో పై కూటమి నేతలు వెల్లడి

**అమరావతి, మే 2(పీపుల్స్ మోటివేషన్) :**

బాబు షూరిటీకి మోదీ గ్యారెంటీ తోడుగా ఉందని.. కూటమి మేనిఫోస్టోకు కేంద్ర సహకారం పూర్తిగా ఉందని కూటమి నేతలు తెలిపారు. కూటమి మేనిఫెస్టోలో ప్రాంతీయ సమత్యులత ఉందని.. అన్ని ప్రాంతాలు అభివృద్ధి చెందుతాయన్నారు. టీడీపీ - జనసేన - బీజేపీ ఉమ్మడిగా విడుదల చేసిన మేనిఫెస్టోపై కూటమి నేతలు మీడియాతో మాట్లాడారు. ఇది ప్రజల గళం నుంచి వచ్చిన ప్రజా మేనిఫెస్టో అని చెప్పుకొచ్చారు. గురువారం టీడీపీ జాతీయ అధికార ప్రతినిధి కొమ్మారెడ్డి పట్టాభిరామ్, బీజేపీ అధికార ప్రతినిధి లంకా దినకర్, జనసేన ప్రధాన కార్యదర్శి శివశంకర్ మాట్లాడుతూ.. అన్ని వర్గాల ప్రజల ఆకాంక్షలు నెరవేర్చడమే కూటమి మేనిఫెస్టో లక్ష్యమని స్పష్టం చేశారు. యువగళం, ప్రజాగళం, జనవాణిలు, కూటమి విడుదల చేసిన వాట్సాప్ నెంబర్‌కు వచ్చిన 1లక్షా 30వేల వినతుల ఆకాంక్షల్లో నుంచి మేనిఫెస్టోను రూపొందించామన్నారు. జగన్ రెడ్డి తొత్తులతో కలిసి తయారు చేసిన మేనిఫెస్టో అట్టర్ ఎ÷-లావ్ అయ్యిందని.. చిత్తుకాగితంగా జనం దాన్ని చెత్త బుట్టలో వేస్తున్నారని వ్యాఖ్యలు చేవారు. జగన్ రెడ్డి చిల్లర రాజకీయాలు చేస్తున్నారని.. జగన్ మానసిక స్థితి దిగజారిపోయిందని విమర్శించారు. 'యువతను నట్టేట ముంచాడు, రైతులను దగా చేశాడు, ఉద్యోగస్తులను హింసించాడు.. జగన్ రెడ్డిని జనాలు నమ్మడంలేదు' అని అన్నారు. కూటమి మేనిఫెస్టోతో అన్ని వర్గాలకు మేలు జరుగుతుందని.. అందుకే అందరూ ఆదరించి పాలాభిషేకాలు చేస్తున్నారని తెలిపారు. చంద్రబాబు మొదటి సంతకం మెగా డీఎస్సీపై ఉంటుందని... రెండో సంతకం ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ రద్దుపై ఉంటుందని కూటమి నేతలు వెల్లడించారు. కూటమి పాలపలో రివర్స్ పీఆర్సీలు ఉండవన్నారు. వాలంటీర్ల జీతాలు పెంచి ఆదుకోవడం జరుగుతుందని హామీ ఇచ్చారు. గ్రామాల్లో 3 సెంట్లు, పట్టణాల్లో 2 సెంట్ల స్థలం ఇచ్చి పేదలను ఆదుకుంటామన్నారు. ఉచిత ఇసుక ఇస్తామన్నారు. ముస్లింలను అన్ని విధాలుగా ఆదుకుంటామని భరోసా ఇచ్చారు. మత సామరస్యంతో పనిచేసి అందరికి మేలు చేస్తామని తెలిపారు. పంచాయతీరాజ్ డిక్లరేషన్ తో పంచాయతీలను అభివృద్ధి చేస్తామన్నారు. 100 రోజుల్లో గంజాయి, డ్రగ్స్‌ను నివారించి మాఫియాను అరికడతామని స్పష్టం చేశారు. కూటమి మేనిఫెస్టోతో రాష్ట్ర సర్వతోముఖాభివృద్ధి సాధ్యం అవుతుందని కూటమి నేతలు పేర్కొన్నారు.

# ల్యాండ్ టైటిల్ యాక్ట్‌పై అబద్ధపు ప్రచారాలు

- ప్రతిపక్షాల తీరును తప్పపట్టిన మంత్రి బొత్స

**విశాఖపట్నం, మే 2(పీపుల్స్ మోటివేషన్) :**

ల్యాండ్ టైటిల్ యాక్ట్‌పై ప్రతిపక్షాలు అబద్ధపు ప్రచారాలు చేస్తున్నారని మంత్రి బొత్స సత్యనారాయణ ఆగ్రహం వ్యక్తం చేశారు. గురువారం మీడియాతో మాట్లాడుతూ.. ల్యాండ్ టైటిల్ యాక్ట్‌పై ఎటువంటి సందేహాలు వద్దని.. జిరాక్స్ పేపర్లు ఇస్తారు అనేది అబద్ధమన్నారు. భూ హక్కు దారులకు ప్రయోజనం కలిగేలా యాక్ట్‌ను తీసుకువస్తున్నామని తెలిపారు. దళారి వ్యవస్థ ఉండకూడదని యాక్ట్ తెస్తున్నామని చెప్పారు. ఎన్నికలు కోడ్ లేకపోతే తప్పుడు ప్రచారం చేసేవారిపై చర్యలు తీసుకోనే వారమన్నారు. ల్యాండ్ టైటిల్ యాక్ట్ చట్టం చేయాలని కేంద్ర ప్రభుత్వం రాష్ట్రలకు సలహాలు, సూచనలు ఇచ్చిందన్నారు. ప్రజల ఆస్తులను మరింత రక్షణ కల్పించాలనేది సీఎం జగన్ ఆలోచన అని చెప్పుకొచ్చారు. వైసీపీ పథకాలను, మేనిఫెస్టో పేజీలను చంద్రబాబు కాఫీ కొట్టారని ఆరోపించారు. టీడీపీ మేనిఫెస్టో చెత్త బుట్టలో వేయడానికి తప్ప దేనికి పనికి రాదన్నారు. ఎన్డీయే మేనిఫెస్టోపై మోదీ, పురంధేశ్వరి బొమ్మలు ఏవి అని ప్రశ్నించారు. కూటమి పార్టీలే మేనిఫెస్టోను అంగీకరించనప్పుడు రాష్ట్ర ప్రజలు ఎందుకు ఆమోదించాలన్నారు. మంచి పని చేస్తున్న సీఎం జగన్ ఫోటో సర్వే రాళ్ళ మీద వేస్తే తప్పేంటి? అని మంత్రి బొత్స సత్యనారాయణ ప్రశ్నించారు.

# అమిత్ షా వీడియో మార్ఫింగ్ కేసు

- కాంగ్రెస్ సోషల్ మీడియాకు చెందిన ముగ్గురి అరెస్ట్

**హైదరాబాద్, మే 2(పీపుల్స్ మోటివేషన్) :**

బీజేపీ అగ్రనేత, కేంద్రమంత్రి అమిత్ షా వీడియో మార్ఫింగ్ కేసులో హైదరాబాద్ పోలీసులు ముగ్గురిని అరెస్టు చేశారు. కాంగ్రెస్ సోషల్ మీడియా ఇంఛార్జ్ మన్నే సతీష్ తో పాటు నవీన్, తస్లీమాలను అరెస్ట్ చేశారు. బీజేపీ నేత ప్రేమేందర్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు హైదరాబాద్ సైబర్ క్రైమ్ పోలీసులు కేసు నమోదు చేశారు. ఢిల్లీ పోలీసుల నోటీసుల కంటే ముందే హైదరాబాదులో కేసు నమోదైంది. గురువారం ముగ్గురిని అరెస్ట్ చేసి హైదరాబాద్ సీపీఎస్‌కు తరలించారు. కాగా రిజర్వేషన్లపై కేంద్ర హోం మంత్రి అమిత్ షా వ్యాఖ్యలను వక్రీకరించారన్న వివాదం నేపథ్యంలో 'డీప్‌ఫేక్' వీడియోలపై ఢిల్లీ హైకోర్టులో పిల్ దాఖలైంది. లోక్‌సభ ఎన్నికలను ప్రభావితం చేస్తున్నందున డీప్‌ఫేక్ వీడియోల వ్యాప్తిని, ప్రసారాన్ని అరికట్టేలా ఎన్నికల కమిషన్‌ను ఆదేశించాలని న్యాయవాదుల బృందం ఈ పిల్‌లో కోరింది. సీనియర్ న్యాయవాది జయంత్ మెహతా బుధవారం తాత్కాలిక ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ మన్మోహన్, జస్టిస్ మన్మీత్ ప్రీతమ్‌సింగ్ అరోరాతో కూడిన ద్విసభ్య ధర్మాసనం ముందు ఈ పిటిషన్ గురించి ప్రస్తావించారు. డీప్‌ఫేక్ వీడియోలపై ఫిర్యాదు చేసినప్పటికీ ఈసీ స్పందించలేదన్నారు. ఎన్నికల వేళ చక్కర్లు కొడుతున్న డీప్‌ఫేక్ వీడియోలు తీవ్ర ఆందోళన కలిగిస్తున్నాయని తెలిపారు. దీనిపై స్పందించిన ధర్మాసనం పిటిషన్ సక్రమంగా ఉంటే గురువారం విచారణ చేపడతామని తెలిపింది. తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి సోమవారం ఢిల్లీ పోలీసులు సమన్లు జారీ చేసిన విషయం తెలిసిందే. కేంద్రమంత్రి అమిత్ షా డీప్ ఫేక్ వీడియో కేసులో భాగంగా సీఎం రేవంత్‌కు సమన్లు జారీ అయ్యాయి. అయితే ఈ నోటీసులపై సీఎం రేవంత్‌రెడ్డి స్పందించారు. బీజేపీపై పోరాటం చేసే వారికి అమిత్ షా నోటీసులు ఇస్తున్నారు. సోషల్ మీడియాలో బీజేపీని ప్రశ్నించినందుకు తెలంగాణ ముఖ్యమంత్రినైనా నాకు, గాంధీ భవన్ నేతలకు ఢిల్లీ పోలీసులు నోటీసులు ఇస్తున్నారని రేవంత్‌రెడ్డి తెలిపారు. ఎన్నికలు వచ్చినప్పుడల్లా మోదీ ప్రభుత్వం ఈడీ, సీబీఐ, ఐటీ అధికారులను పంపిస్తున్నారని చెప్పారు. కాగా.. ఈ కేసులో మే 1న హాజరుకావాల్సిందిగా ఢిల్లీ పోలీసులు నోటీసుల్లో పేర్కొన్నారు. రిజర్వేషన్లు రద్దు చేస్తున్నారని అమిత్ షా పేరుతో ఓ ఫేక్ వీడియోను కాంగ్రెస్ పార్టీ వైరల్ చేసింది. ఫేక్ వీడియోపై కేంద్ర హోం శాఖ ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఢిల్లీ స్పెషల్ సెల్ పోలీసులు ఎఫ్ఐఆర్ నమోదు చేశారు.

# బిజెపి రిజర్వేషన్ల రద్దు ముమ్మాటికీ నిజం

- మంత్రి ఉత్తమ్ కుమార్ వెల్లడి

**సూర్యాపేట, మే 2(పీపుల్స్ మోటివేషన్) :**

మళ్లీ బీజే అధికారంలోకి వస్తే రిజర్వేషన్లు రద్దు చేస్తుందని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు. సూర్యాపేట జిల్లా మోతెలో పార్లమెంట్ ఎన్నికల సన్నాహక సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. ఎన్నో ఏండ్లుగా కలిసి మెలిసి ఉంటున్న భారతీయుల మధ్య బీజేపీ చిచ్చు పెడుతున్నది.మతవిద్వేషాలు రెచ్చగొడుతూ ఆ పార్టీ అధికారంలోకి రావాలని చూస్తున్నది. మరోసారి అవకాశం ఇస్తే దేశాన్నే అమ్ముకుంటారని విమర్శించారు. రిజర్వేషన్ల పరిరక్షణ, అన్ని వర్గాల సంక్షేమానికి కాంగ్రెస్‌ను గెలిపిం చాలన్నారు. ఆయన వెంట నల్లగొండ పార్లమెంట్ కాంగ్రెస్ అభ్యర్థి రఘువీర్ రెడ్డి, ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి, తదితరులు ఉన్నారు. ఇకపోతే లోక్‌సభ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీకి ఒక్క సీటు కూడా రాదని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు. మాజీ మంత్రి జగదీష్ రెడ్డి కోదాడను అభివృద్ధి చేసిందేమీ లేదని విమర్శించారు. జీజేపీ మతాన్ని అడ్డుపెట్టుకుని విద్వేషాలను సృష్టస్తుందని.. ఆ పార్టీకి మరో అవకాశం ఇస్తే ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ రిజర్వేషన్లకు తూట్లు పొడుస్తుందని చెప్పారు. పదేళ్ళుగా బీజేపీ ప్రచారానికే పరిమితం అయ్యిందని చేసిందేమీ లేదని విమర్శించారు.సీఎం రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో తాము 11 మంది కలిసి క్రికెట్ జట్టుగా ఏర్పడి రాష్ట్రాన్ని అభివృద్ధి బాటలో తీసుకెళ్తున్నామని చెప్పారు మంత్రి ఉత్తమ్. తన కంటే గొప్పగా కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి రఘువీర్ రెడ్డి పార్లమెంట్ లో ప్రజల తరపున పోరాడుతాడన్నారు. ప్రతి కార్యకర్త సైనికుడిలా పనిచేసి రఘువీర్ గెలుపుకు కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి, మాజీ ఎమ్మెల్యే చందర్రావు తదితరులు హాజరయ్యారు.

# ఎపిలో పెరుగుతున్న ఎండలు

**పోలింగ్ సమయం పెంచాలని టిడిపి వినతి**

**అమరావతి, మే 2(పీపుల్స్ మోటివేషన్) :**

ఈ వేసవిలో ఎండల తీవ్రత దృష్ట్యా పోలింగ్ సమయాన్ని పెంచాలని టిడిపి కూటామి ఇసిని కోరింది. అత్యధిక ఉష్ణోగ్రతలతో కొన్ని రాష్ట్రం నిప్పుల కొలిమిలా మారుతోంది. అసలు ఇంటి నుంచి బయట అడుగుపెట్టాలంటనే ప్రజలు హతలెత్తిపోతున్నారు. ఈ నేపథ్యంలోనే.. పోలింగ్ సమయాల్లో మార్పులు చేయాలని తెలుగుదేశం పార్టీ కేంద్ర ఎన్నికల సంఘాన్ని కోరింది. మధ్యాహ్నం సమయంలో ఎండ తీవ్ర రికార్డ్ స్థాయిలో ఉంటోందని.. ఆ టైంలో ప్రజలు బయటకు వచ్చే పరిస్థితి లేదని, దీనిని దృష్టిలో పెట్టుకొని పోలింగ్ సమయంలో మార్పులు చేయాలని టీడీపీ అభ్యర్థించింది. ఈ మేరకు ఎన్నికల సంఘానికి టీడీపీ రాజ్యసభ మాజీ ఎంపీ కనకమేడల రవీంద్రకుమార్ లేఖ రాశారు. ఈ వేసవి కాలంలో రాష్ట్రంలో ఎండ తీవ్రత చాలా ఎక్కువగా ఉందని, ఈ అంశాన్ని దృష్టిలో పెట్టుకొని ఓటింగ్ సమయాన్ని పెంచాలని ఆ లేఖలో విజ్ఞప్తి చేశారు. ఉదయం 7 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు జరిగే పోలింగ్ సమయాన్ని మరో గంటల పెంచాలని కోరారు. ఎండల తీవ్రత దృష్ట్యా ఇప్పటికే తెలంగాణలో ఓటింగ్ సమయాన్ని పెంచారని, అదే తరహాలో ఏపీలో కూడా సమయం పెంచాలని డిమాండ్ చేశారు. పెరుగుతున్న ఓటింగ్ శాతాన్ని కూడా దృష్టిలో పెట్టుకొని, ఓటింగ్ సమయాన్ని పెంచాల్సిందిగా తన లేఖలో కనకమేడల కోరారు. ఇదిలావుండగా.. ఏపీలో మే 13వ తేదీన 175 అసెంబ్లీ, 25 లోక్‌సభ నియోజకవర్గాలకు గాను ఎన్నికలు జరగనున్నాయి.

# ఎన్నికల వేళ ముమ్మరంగా తనిఖీలు

**హైదరాబాద్, మే 2(పీపుల్స్ మోటివేషన్) :**

ఎన్నికల వేళ నగరంలో భారీగా మద్యం పట్టుబడింది. నగరంలోని వివిధ ప్రాంతాల్లో అక్రమంగా తరలిస్తున్న మద్యాన్ని ఎస్‌వోటీ పోలీసులు పట్టుకున్నారు. ఎన్నికల నేపథ్యంలో మద్యం సరఫరాకు చెక్ పెట్టేందుకు పోలీసులు అన్ని ప్రాంతాల్లో చెక్‌పోస్టులు ఏర్పాటు చేశారు. ఇప్పటికే నిబంధనలు అతిక్రమించి అక్రమంగా తరలిస్తున్న మద్యం పోలీసులకు చిక్కింది. తాజాగా దాదాపు నాలుగు వేల లీటర్ల మద్యాన్ని ఎస్‌వోటీ పోలీసులు పట్టుకున్నారు. సైబరాబాద్ సీపీ నిర్దిష్టమైన సూచనల మేరకు సైబరాబాద్‌లోని వివిధ ప్రాంతాలలో ఎస్‌వోటీ పోలీసులు, వివిధ పోలీసు స్టేషన్ల సిబందితో కలిసి నిఘా పెట్టారు. ఈ క్రమంలో నిబంధనలు అతిక్రమించి రవాణా అవుతున్న 37 లక్షల విలువగల నాలుగువేల లీటర్స్ మద్యం పోలీసులకు చిక్కింది. మొత్తం మూడు ప్రాంతాల్లో మద్యంతో పాటు నగదును పోలీసులు పట్టుకున్నారు. బాచుపల్లి పోలీస్‌స్టేషన్ ప్రాంతంలో నిబంధనలకు వ్యతిరేకంగా తరలిస్తున్న రూ.21,53,470 విలువగల 2597.88 లీటర్ల మద్యం పట్టుబడింది. బాచుపల్లి పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. పేట్ బషీరాబాద్ పీఎస్ ప్రాంతంలో నిబంధనలకు వ్యతిరేకంగా తరలిస్తున్న రూ.15,46,340 విలువగల 1916.2 లీటర్ల మద్యాన్ని పట్టుకున్నారు.

తెలుగు దినపత్రిక
పీపుల్స్ మోటివేషన్
People's Motivation




# టిల్లూ క్యూబ్‌లో పూజా హెగ్డే



అగ్ర కథానాయిక పూజాహెగ్డేకు గత కొంతకాలంగా అదృష్టం కలిసి రావడం లేదు. వరుస పరాజయాలతో ఈ భామ కెరీర్ సాగుతున్నది. ప్రస్తుతం సినిమాలకు కాస్త బ్రేక్‌నిచ్చి కుటుంబ సభ్యులతో విరామ సమయాల్ని గడుపుతున్నది. తాజా సమాచారం ప్రకారం తెలుగు ఇండస్ట్రీ నుంచి ఈ అమ్మడు ఓ గుడ్‌న్యూస్‌ను అందుకున్నట్లు తెలిసింది. వివరాల్లోకి వెళితే..టిల్లు, టిల్లు స్వేర్ చిత్రాలు యువతరంలో మంచి ఆదరణ దక్కించుకున్నాయి. టిల్లు పాత్రలో హీరో సిద్ధు జొన్నలగడ్డ తనదైన మేనరిజమ్స్, హైదరాబాదీ కామెడీతో ఆకట్టుకున్నారు. ఈ రెండు చిత్రాలకు కొనసాగింపుగా 'టిల్లు క్యూబ్' తెరకెక్కబోతున్న విషయం తెలిసిందే. ప్రస్తుతం ఈ సినిమా స్క్రిప్ట్‌ను సిద్ధం చేసే పనిలో ఉన్నారు హీరో సిద్ధు జొన్నలగడ్డ. తాజా సమాచారం ప్రకారం ఈ సినిమాలో కథానాయికగా పూజాహెగ్డేను ఎంపిక చేసినట్లు తెలిసింది. డీజే టిల్లు, టిల్లు స్వేర్ చిత్రాల్లో కథానాయిక పాత్రలకు చాలా ప్రాధాన్యత ఉన్న విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో మూడో భాగంలో పూజహెగ్డేను కథానాయికగా తీసుకోబోతున్నారని వార్తలొస్తున్నాయి. అయితే ఈ వార్తలో నిజమెంతో తెలియాలంటే చిత్ర బృందం నుంచి అధికారిక ప్రకటన రావాల్సిందే.

## తలైవా జీవితం ఆధారంగా చిత్రం

అభిమాన హీరోను తెరపై చూస్తే ఫ్యాన్స్ ఆ కిక్కే వేరుగా ఉంటుంది. ఇక వారు చేసే యాక్షన్ వెండితెరపై ఆవిష్కరించ చేస్తే ఆనందంలో మునిగి తేలుతుంటారు ప్రేక్షకులు. తాము అభిమానించే హీరో జీవితం తెరపైకి వస్తే సినీ ప్రియులకు పండగే. బాలీవుడ్‌లో ఎన్నో విజయవంతమైన చిత్రాలతో దర్శకనిర్మాతగా గుర్తింపు తెచ్చుకున్న సాజిద్ నదియావాలా అలాంటి ప్రయత్నంలోనే ఉన్నారు. ప్రస్తుతం ఆయన తమిళ అగ్ర నటుడు అగ్ర కథానాయకుడు రజనీకాంత్ బయోపిక్‌ను రూపొందించడానికి సన్నాహాలు చేస్తున్నారని టాక్ వినిపిస్తోంది. 'సాజిద్ కేవలం రజనీకాంత్ నటనకు మాత్రమే కాదు. ఆయన వ్యక్తిత్వానికి కూడా వీరాభిమానులుంటారు. ఆయన చేసే సేవలు ఎంతో స్ఫూర్తిదాయకం. అయితే ఆయన గురించి పూర్తి విషయాలు ఎవరికీ తెలియదు. అందుకే ఆయన జీవితాన్ని తెరపై చూపించాలని సాజిద్ నిర్ణయించు కున్నారని సన్నిహిత వర్గాలు తెలిపాయి. బస్ కండక్టర్ నుంచి సూపర్ స్టార్ వరకూ ఆయన ఎలా ఎదిగారు, ఎక్కే ఒక్కో మెట్టులో ఎలాంటి సవాళ్లను ఎదుర్కొన్నారు అన్నది సినిమాగా తీర్చిదిద్దడానికి సన్నాహాలు చేస్తున్నారు. ఇప్పటికే ఆయన ఈ కథపై చర్చలు చేస్తునట్లు, ఆయన కుటుంబంతో చర్చలు జరుపుతున్నారని' అని సన్నిహిత వర్గాలు తెలిపాయి. ఇప్పటికే ఈ సినిమా స్క్రిప్ట్ పనులు కూడా మొదలయ్యాయట.గతేడాది 'జైలర్'తో భారీ విజయం అందుకున్నా తలైవా ఈ ఏడాది తన కూతురు దర్శకత్వంలో వచ్చిన లాల్ సలామ్ చిత్రంతో పరాజయాన్ని చవిచూశారు. ప్రస్తుతం ఆయన వేట్టయాన్' చిత్రంతో బిజీగా ఉన్నారు. టి.జె జ్ఞానవేల్ ఈ చిత్రానికి దర్శకుడు. తదుపరి లోకేష్ కనకరాజ్ దర్శకత్వంలో 'తలైవర్171' చిత్రం చేయనున్నారు.




# హరిహరవీరమల్లు టీజర్ విడుదల

● **క్రిష్ స్థానంలో జ్యోతికృష్ణ డైరెక్షన్**

పవన్ కల్యాణ్ హీరోగా నటిస్తున్న చిత్రం 'హరిహర వీరమల్లు' తొలిసారి నటిస్తున్న పాన్ ఇండియా పీరియాడిక్ యాక్షన్ ఎంటర్‌టైనర్ ఇది. క్రిష్ జాగర్లమూడి దర్శకత్వంలో ఈ చిత్రం మొదలైంది. మెగా సూర్య ప్రొడక్షన్స్‌పై ఏఎమ్ రత్నం నిర్మాతగా ఈ చిత్రం ఇప్పటికే 50 శాతం చిత్రీకరణ పూర్తి చేసుకుంది. సినిమా ప్రారంభమై దాదాపు మూడేళ్లు కావొస్తున్నా... ఇంకా ఓ కొలిక్కి రాలేదు. కారణం పవన్ జనసేన పార్టీ పనుల్లో నిమగ్నం కావడం, ప్రచారంలో బిజీ కావడం. దర్శకుడు క్రిష్ మాత్రం మూడేళ్ల ఇదే ప్రాజెక్ట్ మీద ఉన్నారు. ఇంకా లేట్ అవుతున్న నేపథ్యంలో ఆ గ్యాప్‌లో క్రిష్ అనుష్కాశెట్టితో ఓ సినిమా మొదలుపెట్టారు. తాజాగా గురవారం 'ధర్మం కోసం యుద్ధం - 2024' అనే ట్యాగ్‌లైన్‌తో 'హరిహర వీరమల్లు' చిత్రం అప్‌డేట్ ఇస్తూ పవర్‌ఫుల్ టీజర్‌ను విడుదల చేశారు. తాజా పోస్టర్‌లో చిన్న మార్పు కనిపించింది. దర్శకుడు క్రిష్ జాగర్లమూడి పక్కన మరో దర్శకుడి పేరు వచ్చి చేరింది. ఎ.ఎం రత్నం తనయుడు జ్యోతి కృష్ణ పేరు దర్శకత్వ విభాగంలో చేరింది. దీనిపై నిర్మాణ సంస్థ క్లారిటీ కూడా ఇచ్చింది. 'ఎనక్కు 20 ఉనక్కు 18', 'నీ మనసు నాకు తెలుసు', 'ఆక్సిజన్' వంటి చిత్రాలను తెరకెక్కించిన జ్యోతికృష్ణ పలు చిత్రాలకు రచయితగా కూడా పనిచేశారు. 'ఆ అనుభవంతో ఆయన 'హరిహర వీరమల్లు' చిత్రం మిగతా షూటింగ్‌ను, నిర్మాణానంతర కార్యక్రమాలను క్రిష్ పర్యవేక్షణలో పూర్తి చేస్తారని పేర్కొన్నారు. అంతే కాదు ఈ ఏడాది చివర్లో సినిమాను విడుదల చేస్తామని కూడా ప్రకటించారు. క్రిష్ మరో సినిమాతో బిజీగా ఉండటం వల్ల ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. క్రిష్ పర్యవేక్షణలో జ్యోతికృష్ణ మిగతా భాగాన్ని ఏ విధంగా తెరకెక్కిస్తాడనే చర్చ మొదలైంది ఇప్పుడు. నిధీ అగర్వాల్ కథానాయికగా, బాబీ దేవోల్ ప్రతినాయకుడిగా నటిస్తున్న ఈ చిత్రానికి ఎం.ఎం.కీరవాణి సంగీతం అందిస్తున్నారు.



# నేడు విడుదలవుతున్న ఆ ఒక్కటీ అడక్కు

అల్లరి నరేశ్ హీరోగా మల్లి అంకం తెరకెక్కించిన చిత్రం 'ఆ ఒక్కటీ అడక్కు' ఫరియా అబ్దుల్లా కథానాయిక. వెన్నెల కిశోర్, వైవా హర్ష తదితరులు కీలక పాత్రలు పోషించారు. ఈ సినిమా మే 3న ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈసందర్భంగా ప్రీరిలీజ్ ఈవెంట్‌ను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి అడివి శేష్ అతిథిగా హాజరయ్యారు. 'డైరెక్టర్‌గా మల్లికి ఇది తొలి సినిమా. నేను ఇప్పటివరకు 32మంది దర్శకులతో వర్క్ చేశాను. వాళ్లందరూ రిలీజ్‌కు ముందు ఒత్తిడి గురయ్యేవారు. కానీ, మల్లి మాత్రం నవ్వుతూ ఉన్నారు. అలా ఉండడం చాలా గ్రేట్. నిర్మాత ఖర్చు విషయంలో ఎక్కడా రాజీ పడలేదు. ఫరియా అబ్దుల్లాతో కలిసి పనిచేయడం చాలా ఆనందంగా ఉంది. ఆమె ఉన్నత స్థానాలకు వెళ్లాలి. 'ఆ ఒక్కటీ అడక్కు' సినిమా అందరినీ నవ్విస్తుంది. పెళ్లికాని వాళ్లు, సంబంధాలు వెతుకుతున్న వాళ్లు అందరూ ఈ చిత్రం చూడాలి. పెళ్లి పేరుతో జరుగుతోన్న మోసాలను ఇందులో చూపించాం. మీ అందరూ కూడా తెలుసుకోవాలి. మే3 థియేటర్‌కు వచ్చి సినిమా చూసి ఎంజాయ్ చేయండి' అని అల్లరి నరేశ్ కోరారు. అడివి శేష్ మాట్లాడుతూ..'నరేశ్ నాకు మంచి ఫ్రెండ్. నా మొదటి సినిమా ప్రీరిలీజ్ ఈవెంట్‌కు ఆయనే గెస్ట్‌గా వచ్చారు. నరేశ్ అంటే నాకు ఇంట్లో వాళ్లతో సమానం. ఫరియా అబ్దుల్లా మంచి అమ్మాయి. ఈ చిత్రబృందంలో చాలామంది నా కెరీర్ ప్రారంభంలో సపోర్ట్ చేశారు. అందుకే ఈ సినిమా నాకూ ప్రత్యేకమైనది. ఈ చిత్రం ప్రేక్షకాదరణ సాధించాలని కోరుకుంటున్నా' అన్నారు.

Printed, Published and Owned by M.RAMESH, H.No. 87/-569, Ground floor, Madhavanagar, Kurnool City, Kurnool - 518002, Andhrapradesh State, and Printing at PSR Printers, No.87-569, Beside, Chenchureddy Apartment, Madhava nagar,Kurnool - 518002 District, Andhrapradesh, Published from H.No. H.No. 87/-569, Ground floor, Madhavanagar, Kurnool City, Kurnool - 518002, Andhrapradesh, Editor : M.RAMESH, Mob : 8008622746,E-mail : peoplesmotivation22@gmail.com